జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :176 పేజీలు 8 వెల : 5

శనివారం 18 ఏప్రిల్ 2026

# ఒక ఎంపీ లక్షల మంది సమస్యలను ఎలా వినగలరు?

**అలా చేస్తే మద్దతిస్తారా..?మహిళా బిల్లును, డీలిమిటేషన్ బిల్లును వేరు చేస్తారా? ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం 50శాతం పెంచుతారా? అని కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. దీనికి అమిత్ షా బదులిస్తూ.. 50శాతం పెంచుతూ సవరణ తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గంట సమయం ఇస్తే బిల్లులో సవరణలు చేసుకొని వస్తామని.. బిల్లుకు మద్దతిస్తారేమో చెప్పాలని అమిత్ షా స్పష్టం చేశారు.**

లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై కొనసాగిన సుదీర్ఘ చర్చ ముగిసింది. వీటిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా (ూఎఱ్ శాష్ట్రుష్ట్ర) సమాధానం ఇచ్చారు. మహిళా సాధికారత కోసమే ఈ బిల్లులను తీసుకొచ్చామని, వచ్చే ఎన్నికల్లో వీటిని అమలు చేసేలా ముందుకెళ్తున్నామన్నారు. అయితే, ఇండి కూటమి సభ్యులు దీన్ని వ్యతిరేకించారని అన్నారు.

**అని అమిత్ షా పేర్కొన్నారు.**

మల్కాజ్‌గిరిలో దాదాపు 30లక్షల ఓటర్లు.. "మల్కాజ్‌గిరిలో దాదాపు 30లక్షల మందికిపైగా ఓటర్లు ఉండగా.. దిల్లీ, బెంగళూరు, గాజియాబాద్‌లో 20లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు. డీలిమిటేషన్ తర్వాత ఆయా చోట్ల రెండు సీట్లు వస్తాయి. దీనివల్ల సభ్యులకు, ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. 1972లో ఇందిరా గాంధీ ప్రభుత్వం లోక్‌సభ సీట్లను 545కు పెంచింది. ఇన్నాళ్లపాటు సీట్లు సంఖ్య పెంచకుండా అడ్డుకున్న ఘనత వారిదే" అని కాంగ్రెస్‌పై అమిత్ షా విరుచుకుపడ్డారు. కాలానికి అనుగుణంగా సీట్ల సంఖ్యలోనూ మార్పు రావాలని అన్నారు.

**ఉత్తరాది.. దక్షిణాది కాదు..**

"ఉత్తరాది.. దక్షిణాది.. ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అంటూ విభజన రాజకీయాలు చేస్తున్నారు. దేశమంతా ఒక్కటే. ఉత్తర, దక్షిణ భేదాలు చూపి దేశాన్ని ముక్కలు చేస్తామంటే కుదరదు. దక్షిణమే కాదు.. కేంద్రపాలిత ప్రాంతాలకు సైతం దేశంపై అంతే అధికారం ఉంటుంది. ప్రాంతాలకు అతీతంగా ఈ సభలోని సభ్యులందరికీ సమాన అధికారం ఉంటుంది" అని అమిత్ షా పేర్కొన్నారు.

**"మూడు బిల్లులపై సమగ్రంగా చర్చ జరిగింది. 130 మంది ఎంపీలు తమ అభిప్రాయాలు చెప్పారు. 56 మంది మహిళా ఎంపీలు మాట్లాడారు. మహిళా బిల్లును విపక్షాలు వ్యతిరేకించాయి. ప్రస్తుత లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో భారీ వ్యత్యాసం ఉంది. ఒకచోట 39లక్షల మంది ఓటర్లు ఉంటే మరోచోట 60 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఒక ఎంపీ లక్షలాది మంది సమస్యలను ఎలా ఆలకించగలరు? నియోజకవర్గాల ఓటర్ల సంఖ్యలో సమతుల్యతను సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఎంపీ తన నిధులు సమర్థంగా వినియోగించుకునేందుకు ఇది తోడ్పడుతుంది. అందుకే ఈ రాజ్యాంగ సవరణకు ఉపక్రమించాం"**

## రాష్ట్రంలో ఎక్సైజ్ పాలసీలో మార్పులు

**ప్రజలకు నాణ్యమైన మద్యం సరఫరా**

**జగన్ హయాంలో కల్తీ మద్యానికి 30వేల మంది మృతి**

**ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి**

2లో..

2లో..

## ప్రతిష్టకు భంగం కలిగేలా పోస్టులు పెడితే ఎలా?

**సజ్జల భార్గవరెడ్డిపై హైకోర్టు ఆగ్రహం**

## ప్రపంచానికి ఇరాన్ శుభవార్త

టెహ్రాన్: ప్రపంచానికి ఇరాన్ శుభవార్త అందించింది. ర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచినట్లు ప్రకటించింది. ఇజ్రాయిల్, లెబనాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ప్రకటనతో ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు అమాంతంగా పడిపోయాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ రవాణాకు కీలకంగా మారిన హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పంద కాలం ముగిసేవరకూ హోర్ముజ్ పూర్తిగా తెరిచి ఉంటుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇరాన్ తాజా ప్రకటనతో.. హోర్ముజ్ జలసంధిలో ఇకపై అన్ని వాణిజ్య నౌకలకు ప్రవేశం ఉంటుంది. అంతర్జాతీయ వాణిజ్య రవాణాకు కీలకమైన ఈ జలమార్గంలో వాణిజ్య నౌకల ప్రయాణాలకు మార్గం సుగమమైంది. ఇరాన్, ఇతర దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపే ఈ జలమార్గంపై.. కొన్ని నెలలుగా వివాదాలు కొనసాగుతున్నప్పటికీ, కాల్పుల విరమణ సమయం ముగిసేవరకూ.. యథావిధిగా వాణిజ్య రవాణా కొనసాగించవచ్చని ఇరాన్ స్పష్టం చేసింది.

## భారత్-పాకిస్థాన్ కంటే దారుణంగా ఏపీ-తెలంగాణ విభజన

**"గతంలో యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ఏపీ, తెలంగాణగా ఎలా విభజించిందో అందరూ చూశారు. బ్రిటిష్ వాళ్లు చేసిన భారత్, పాకిస్థాన్ విభజనకంటే దారుణంగా చేశారు. అలాంటి వారసత్వం కాంగ్రెస్ సొంతం"**

**భాజపా ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్య**

**రేవంత్‌రెడ్డి హైబ్రిడ్ విధానం హాస్యాస్పదమని ఎద్దేవా**

**"బిహార్‌లోని సాధారణ ఓటరు ఓటు విలువ కంటే తెలంగాణలోని ఓటరు విలువ ఎక్కువగా ఉండాలని చెప్పడమంటే అది రాజ్యాంగం చెప్పిన ఒక ఓటు.. ఒకే విలువ అన్న సూత్రాన్ని ధ్వంసంచేసినట్లే.**

దిల్లీ:భాజపా ఎంపీ తేజస్వీ సూర్య విమర్శించారు. ఆయన గురువారం లోక్‌సభలో మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లుపై మాట్లాడుతూ పై వ్యాఖ్య చేశారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలో ఉండటం వల్లే ఇప్పుడు మహిళా రిజర్వేషన్లతో పాటు, నియోజకవర్గాల పునర్విభజన ప్రశాంతంగా చేయగలుగుతోందని మాట్లాడారు. దేశంలో నియోజకవర్గాల పునర్విభజనకు జనాభా, జీఎస్‌డీపీ హైబ్రిడ్ విధానాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన డిమాండ్ అత్యంత హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. "బిహార్‌లోని సాధారణ ఓటరు ఓటు విలువ కంటే తెలంగాణలోని ఓటరు విలువ ఎక్కువగా ఉండాలని చెప్పడమంటే అది రాజ్యాంగం చెప్పిన ఒక ఓటు.. ఒకే విలువ అన్న సూత్రాన్ని ధ్వంసంచేసినట్లే. ఈ విధానం ద్వారా కాంగ్రెస్ వారు ధనవంతులకు ఎక్కువ ఓట్లు, పేదలకు తక్కువ ఓట్లు కావాలనుకుంటున్నారా? దీని ప్రకారం వెళ్తే ముఖేశ్‌అంబానీకి లక్ష ఓట్లు దక్కితే, పేదలకు ఒక్క ఓటు మాత్రమే ఉంటుంది. కాంగ్రెస్ విధానం ఇదేనా?అన్నది స్పష్టంచేయాలి. నియోజకవర్గాల పెంపును రాష్ట్రాల జీఎస్‌డీపీతో ముడిపెట్టడం అత్యంత తెలివితక్కువ వాదన. రాజ్యాంగ విరుద్ధం" అని విమర్శించారు. "గత యూపీఏ పదేళ్ల పాలనతో పోలిస్తే మోదీ పదేళ్ల పాలనలో కేంద్ర పన్నుల్లో దక్షిణాది రాష్ట్రాల వాటా సగటున 250% పెరిగింది" అని తేజస్వి పేర్కొన్నారు.

### సీఎం రేవంత్‌రెడ్డి ప్రాంతీయ వైషమ్యాలు

## సృష్టిస్తున్నారు

హైదరాబాద్: డీలిమిటేషన్ ప్రక్రియపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉత్తరాది.. దక్షిణాది అంటూ ప్రాంతీయ వైషమ్యాలను సృష్టిస్తున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆరోపించారు. కేరళ కంటే తెలంగా ణలో జనాభా ఎక్కువ ఉందని, కేరళలో 20 ఎంపీ సీట్లు ఉండగా, తెలంగాణలో 17 మాత్రమే ఉన్నాయని... ఈ క్రమంలో కేరళలో సీట్లు తగ్గించాలని రేవంత్ కోరగలరా? అని ప్రశ్నించారు. గురువారం భాజపా రాష్ట్ర కార్యాల యంలో రామచందర్‌రావు విలేకరులతో మాట్లాడుతూ... "కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఎక్కువ జనాభా ఉన్న రాష్ట్రాలకు తక్కువ సీట్లు ఇచ్చారు. ఇప్పుడు తెలంగాణలో 50% సీట్లు పెరిగితే.. యూపీలో 50% పెరుగు తాయి. దక్షిణాదిలో సీట్లు గతంలోనే తగ్గాయి. ఇప్పుడు తగ్గుతున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణ పాటించడంతో జనాభా తగ్గిందని, ఉత్తరాదిన పాటించలేదని రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి వితండవాదం చేస్తున్నారు. రాష్ట్రాల జీఎస్డీపీ ఆధారంగా సీట్లు పెంచాలన్న రేవంత్‌రెడ్డి డిమాండ్ సరైంది కాదు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ చేయాలని రాహుల్ కొత్త పార్లమెంటు భవనంలోనే కోరారు. ఇప్పుడు 543 సీట్లలో మాత్రమే మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేయడం హాస్యాస్పదం" అని అన్నారు.

## బ్యారేజీల పునరుద్ధరణలో మాట రానివ్వొద్దు

**ఎన్డీఎస్ఏ మార్గదర్శకాల మేరకే చేయాలి: సీఎం**

**మంత్రి ఉత్తమ్‌తో కలిసి అధికారులతో దిల్లీలో సమీక్ష**

దిల్లీ: కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులను జాతీయ ఆనకట్టల భద్రత పర్యవేక్షక సంస్థ (ఎన్డీఎస్ఏ) మార్గదర్శకాల మేరకే చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. దిల్లీలో ఆయన గురువారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి అధికారులు, ఇంజినీర్లతో బ్యారేజీల అంశంపై సమీక్ష నిర్వహించారు. బ్యారేజీల వద్ద పరీక్షలు, బోర్ల తవ్వకాలు, పనుల్లో వేగం పెంచే చర్యలు ఎంతవరకు వచ్చాయంటూ బ్యారేజీల పునరుద్ధరణ పనుల కోసం ఏర్పాటు చేసిన స్టీరింగ్ కమిటీ కన్వీనర్, కర్నల్ పరీక్షిత్ మెహ్రాను సీఎం ఆరా తీసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా మేడిగడ్డ బ్యారేజీ వద్ద బోర్ల తవ్వకాలు ఈ నెలాఖరులోగా పుంజుకుంటాయని పరీక్షిత్ వివరించినట్లు సమాచారం. దీంతో బ్యారేజీల పునరుద్ధరణలో వేగం పెంచాలని సీఎం సూచించారు. ఈ పనులకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నందున తాత్కాలిక పనులు చేయడం, వెయ్యి బోర్లు వేయాల్సిన చోట అరకొరగా వేసి వదిలేయడం వంటివి చేయవద్దని సీఎం అప్రమత్తం చేశారు. ప్రభుత్వానికి మాట రానివ్వద్దని సూచించారు. గత పాలకులు అలాగే చేశారని, అనేక రకాల తప్పులు చేయడం వల్లే ఈ రోజు బ్యారేజీలు పనికిరాకుండా పోయాయని పేర్కొన్నారు. అలాంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వకుండా బ్యారేజీలను పకడ్బందీగా పునరుద్ధరించి వినియోగంలోకి తేవాలని సూచించినట్లు తెలిసింది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# కాళేశ్వరంపై ఎలాంటి దురుద్దేశ్యం లేదు

న్యూఢిల్లీ: కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డికి, తమ ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తామని పేర్కొన్నారు.శుక్రవారం ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్‌తో కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు, పునరుద్ధరణపై చర్చించామని తెలిపారు. గోదావరి వరదలు వచ్చేలోగా సాయిల్ టెస్టింగ్, డిజైన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంపై కేసీఆర్ హయాంలో చేసిన పొరపాటు తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరాన్ని నిర్మించారని, అది కూలిపోయిందని అన్నారు. కాళేశ్వరంపై దాదాపు రూ.97 వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి ఆ ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు. కాళేశ్వరంపై ప్రతి ఏడాది రూ.10వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు. ప్రజాధనం ఉపయోగించడంతోనే దాన్ని ఎలా రిపేర్ చేయాలో ఆలోచించి ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అన్నీ విషయాలు గమనిస్తున్నారని అన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ డ్యామేజ్ సాయిల్ టెస్ట్, డిజైన్ల ఖర్చులను కాంట్రాక్ట్ సంస్థలే భరిస్తాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# మనస్సాక్షిగా మహిళా బిల్లుకు మద్దతు ఇవ్వండి

న్యూఢిల్లీ: పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వాలని ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. పార్లమెంట్ సభ్యులంతా తమ మనస్సాక్షికి అనుగుణంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో గొప్ప అవకాశమని ఆయన కొనియాడారు. మహిళలకు తగిన హక్కులను కల్పించడంలో అందరం సమష్టిగా చరిత్ర సృష్టించాలన్నారు. ఏకాభిప్రాయంతో ఈ సవరణను ఆమోదించాలని, దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఎక్స్ వేదికగా ప్రధాని కోరారు. 'నేను ఎంపీలందరినీ కోరేది ఒక్కటే.. మీ ఇంట్లోని తల్లిని, సోదరిని, కుమార్తెను, భార్యను గుర్తుంచుకుని.. మీ మనస్సాక్షి చెప్పిందే వినండి. దేశ మహిళలకు సాధికారత కల్పించడం అనేది ఒక గొప్ప అవకాశం. వారికి కొత్త అవకాశాలను దూరం చేయకండి. ఈ సవరణ ఏకాభిప్రాయంతో ఆమోదం పొందితే.. దేశంలో మహిళా శక్తి మరింత బలోపేతమవుతుంది. ఫలితంగా.. దేశ ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. రండి.. ఈ రోజు మనమందరం కలిసి చరిత్ర సృష్టిద్దాం' అని మోదీ పిలుపునిచ్చారు. మహిళలకు వారి హక్కులు ఇచ్చేందుకు సమయం ఆసన్నమైందని అంతకముందు జరిగిన చర్చ సందర్భంగా మోదీ ప్రసంగించారు. నారీ శక్తి వందన్ అధినియమ్‌కు చేసిన సవరణలపై పార్లమెంటులో సవివరమైన, సుదీర్ఘ రీతిలో చర్చ జరుగుతోందన్నారు. ఇప్పటివరకు జరిగిన చర్చలో సదరు బిల్లుపై ఉన్న అపోహలను తొలగించామని, సభ్యుల సందేహాలన్నింటినీ నివృతి చేశామని ఆయన తెలిపారు. ఇది చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య అని, దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్‌ను రాజకీయం చేశారని, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. ఈ బిల్లు లోక్‌సభలో ఓటింగ్‌కు రానున్న నేపథ్యంలో ఎంపీలంతా సంపూర్ణ మద్దతు ప్రకటించాలని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు మోదీ. సభ్యులు సున్నితంగా వ్యవహరించాలని, 'నారీ శక్తి' మనోభావాలను దెబ్బతీయవద్దని కోరారు.

నారీ శక్తి వందన్ అధినియమ్‌కు సవరణలు చేసే విషయంపై పార్లమెంట్‌లోచర్చ జరుగుతోంది. నిన్నరాత్రి ఒంటిగంట వరకు చర్చ నడిచింది. బిల్లుల విషయంలో ఉన్న అపోహలను తొలగించేలా ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. నాలుగు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎన్నో రాజకీయాలు జరిగాయి. దేశ జనాభాలో సగ భాగంగా ఉన్నవారు తమ హక్కులను పొందడానికి సమయం ఆసన్నమైంది. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో వారికి ప్రాతినిధ్యం లేకపోవడం సరికాదు. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలకు నా విన్నపం ఒక్కటే. పూర్తి పరిశీలన తర్వాత మహిళా రిజర్వేషన్‌కు అనుకూలంగా నిర్ణయం తీసుకొని ఓటు వేయండి' అని ప్రధాని కోరారు. మహిళా శక్తికి సేవచేయడానికి, వారిని గౌరవించేందుకు ఇదొక అద్భుత అవకాశం. మహిళలకు కొత్త అవకాశాలను దూరం చేయొద్దు. చరిత్ర సృష్టించేందుకు ఈ రోజు మనమంతా ఏకమవుదాం' అని 'ఎక్స్'లో పిలుపునిచ్చారు.

# 2023లోనే ఆమోదించిన బిల్లును అమలు చేయండి

న్యూఢిల్లీ:ఇప్పటికే 2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని, దానినే అమలు చేయాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రస్తుతం ప్రతిపాదించిన బిల్లు మహిళల సాధికారత కోసం పెట్టింది కాదని విమర్శించారు. ఈ బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. అంతగా కావాలంటే పాత మహిళా రిజర్వేషన్ల బిల్లును రద్దు చేసి.. ఇప్పుడు కొత్తగా మళ్లీ తీసుకురావాలని కేంద్రానికి సూచించారు. లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళా బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. అంతగా కావాలంటే పాత బిల్లును రద్దు చేసి.. మళ్లీ తీసుకురండి. మేం ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా మద్దతిస్తాం. బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల ఈ బిల్లు క్షమించరాని, క్రూరమైన చర్య. ఓబీసీ సోదరుల నుంచి అధికారం లాక్కునే ప్రయత్నం జరుగుతోందన్నారు. కులగణన ప్రారంభమైందని హోంమంత్రి అమిత్ షా చెప్పారు. ఇప్పుడు కులగణనతో సంబంధం లేకుండా డీలిమిటేషన్ ఎందుకు జరుగుతోందని, విపక్షాలన్నీ దీన్ని ఓడిస్తాయని రాహుల్ గాంధీ అన్నారు.

న్యాయవ్యవస్థ, ప్రైవేటు రంగం వంటి కీలక రంగాల్లో ఓబీసీలు, దళితులు ఎక్కడున్నారు? దేశ అత్యున్నత బ్యూరోక్రసీలో వీరు ఎక్కడున్నారు? ఓబీసీలకు అధికారం, భాగస్వామ్యం ఇచ్చేందుకు భాజపా సిద్ధంగా లేదు. తన ప్రాబల్యం తగ్గిపోతోందన్న భయం ఆ పార్టీకి పట్టుకుంది. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలను భాజపా గౌరవించడం లేదని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా మోదీని పరోక్షంగా ఇంద్రజాలికుడంటూ రాహుల్ వ్యాఖ్యానించడం సభలో గందరగోళానికి కారణమైంది. దీనిపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేయగా.. భాజపా సభ్యులు కూడా రాహుల్ తీరుపై మండిపడ్డారు. ప్రధాన మంత్రిని అవమానిస్తున్నారని, ఇందుకు రాహుల్ వెంటనే క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా దేశంలో కులగణన డిమాండ్‌ను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. 'ఈ బిల్లు ఆమోదం పొందదని బీజేపీకి కూడా తెలుసు. వాళ్లంత తెలివతక్కువ వాళ్లు కాదు. ఈ బిల్లును విపక్షంలోని ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తారని వాళ్లకు తెలుసు. అయినా ప్రధాని రెండు సందేశాలు పంపాలనుకున్నారు. ఇందులో మొదటిది.. దేశ ఎలక్టోరల్ మ్యాప్‌ను ఆయన మార్చాలను కున్నారు. రెండవది.. తాను మహిళా పక్షపాతినని మరోసారి చాటిచెప్పాలని అనుకున్నారు. బాలాకోట్ మెజిషియన్, డీమోనిటైజేషన్ మెజియన్, సిందూర్ మెజిషియన్ అక్షస్మాత్తుగా పట్టుబడ్డారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు.ప్రధానమంత్రిని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధానిపై అభ్యంతరకరమైన భాష వాడటాన్ని తప్పుపట్టారు. బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్ ప్రస్తావనతో దేశాన్ని, మిలటరీని అవమానపరుస్తున్నారని అన్నారు. దేశ ప్రధానమంత్రి గురించి విపక్ష నేత ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని, ఆ వ్యాఖ్యాలను రికార్డులను నుంచి తొలగించాలని స్పీకర్ ఓం బిర్లాను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. అందుకు స్పీకర్ అంగీకరించారు.

# రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్ములా

న్యూఢిల్లీ: దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గకుండా డీలిమిటేషన్ ప్రక్రియ జరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కొత్త నాయకత్వానికి అవకాశం వస్తుందని ప్రతిపక్షాలు డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని రాష్ట్రాలకు సమానంగా సీట్ల పెంపు నిర్ణయం తీసుకుంటే.. తప్పుదు వ్యాఖ్యలు చేస్తున్నారు. డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని మండిపడ్డారు. మహిళల రిజర్వేషన్లకు ఎంఐఎం వ్యతిరేకం. ఈ అంశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను కలిపింది ఎంఐఎం పార్టీయే. సీఎం రేవంత్‌రెడ్డిది హైబ్రిడ్ ఫార్ములా కాదు.. అది అసదుద్దీన్ ఓవైసీ ఫార్ములా అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణ, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. విపక్షాలు రాజకీయ దురుద్దేశంతో, ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నాయని ఆయన మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలును అడ్డుకోవాలనే తప్పుడు ఆలోచనతో ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ అపోహలు సృష్టించడం సరికాదని

ఆయన హితవు పలికారు. ప్రతిపక్షాలు పార్లమెంట్ సాక్షిగా పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్నాయని, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం వారి రాజకీయ ప్రయోజనాల కోసమేనని ధ్వజమెత్తారు.

దక్షిణ భారతదేశానికి న్యాయం చెయ్యడమే మోదీ ఫార్ములా. న్యాయమా, అన్యాయమా అనే దానిపై చర్చకు సిద్ధమా? అసదుద్దీన్ హైబ్రిడ్ ఫార్ములా ఇది, రేవంత్ రెడ్డి ఫార్ములా కాదు. మజ్లిస్ పార్టీ మహిళ రిజర్వేషన్లకు వ్యతిరేకం. ఈ పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను కలిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం మజ్లిస్ పార్టీకి లొంగిపోయి పనిచేస్తోంది. 360 మంది తెలంగాణ ఉద్యమకారులను అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం కాల్చి చంపింది. తెలంగాణ చివరి దశ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానం చేసుకున్నారు. పార్లమెంట్లో బిల్లు పెట్టినప్పుడు కాంగ్రెస్ ఎంపీలే కారం పొట్లాలు, పెప్పర్ స్ప్రేలు కొట్టారు. తెలంగాణ విభజనపై ఎంపీ తేజస్వి సూర్య చేసిన తన వ్యాఖ్యలు తప్పు అయ్యాయని ఒప్పుకున్నారు. మహిళ రిజర్వేషన్, నియోజకవర్గాల పెంపు బిల్లును అడ్డుకునేవారు చరిత్రహీనులుగా మిగిలిపోతారు. దక్షిణాది రాష్ట్రాలకు నరేంద్ర మోదీ న్యాయం చేస్తున్నారని అన్నారు.

# సిగాచీ బాధితులను నట్టేట ముంచారు

హైదరాబాద్: సిగాచి ప్రమాద బాధితులకు ఇచ్చిన హామీని కూడా నిలుపుకోలేక తన అసమర్థతను సీఎం రేవంత్ రెడ్డి మరోసారి చాటుకున్నారని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. నాడు కోటి రూపాయల సాయం అంటూ సిగాచి బాధితులను నమ్మబలికి అందులో సగం కూడా వారికి చేర్చని రేవంత్ రెడ్డి నయవంచనలో తనను మించినవారు లేరని నిరూపించుకున్నారని అన్నారు. ఆ పూటకు మాటలు చెప్పడం.. ఆ తర్వాత తాను చెప్పిన మాటలకే విలువ ఇవ్వకపోవడం రేవంత్ రెడ్డికే చెల్లిందని విమర్శించారు. సిగాచి పరిశ్రమ అగ్నిప్రమాదంలో 54 మంది అమాయక కార్మికులు ప్రాణాలు కోల్పోతే, ఆ బాధితుల కుటుంబాలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహ.. మృతదేహాల సాక్షిగా ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించారని తెలిపారు. కానీ ఇదంతా కంటితుడుపు చర్యే అని, బాధితులకు జరిగిన న్యాయం శూన్యమని ప్రభుత్వం అసెంబ్లీలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంతో తేటతెల్లమైందని పేర్కొన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం కుమ్మక్కై పరిహారం లెక్కల్లో చేస్తున్న మోసం అంతా ఇంతా కాదని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం అసెంబ్లీలో సమర్పించిన అధికారిక లెక్కల ప్రకారం, 54 మంది బాధితులకు కలిపి ఇప్పటివరకు చెల్లించిన రూ. 24.51 కోట్లను విభజించి చూస్తే, ఒక్కో కార్మికుడి కుటుంబానికి సగటున అందిన పరిహారం కేవలం రూ. 45.40 లక్షలు మాత్రమే అని తెలిపారు. అంటే ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన కోటి రూపాయల పరిహారంలో ఇంకా ఒక్కో కుటుంబానికి దాదాపు రూ. 54.60 లక్షల చొప్పున, మొత్తంగా రూ. 29.48 కోట్ల బకాయిని ఈ ప్రభుత్వం ఎగ్గొట్టి బాధితులను నట్టేట ముంచిందని మండిపడ్డారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ పేద బాధిత కుటుంబాలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. ఇక్కడ మరో మోసం దాగుందని విమర్శించారు. యాజమాన్యం తాము 40 నుంచి 42 లక్షలు ఇస్తున్నామని కోర్టుల ముందు ఒప్పుకుందని చెప్పారు. అసలు నిజమేంటంటే, వారు సొంతంగా ఇచ్చిన 25 లక్షలకు.. కార్మికులు చనిపోవడం వల్ల చట్టబద్ధంగా వారికి రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ, లైఫ్ ఇన్సూరెన్స్ డబ్బులను కూడా కలుపుకుని ఈ లెక్కలు చూపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, యాజమాన్య అమానవీయతకు, దిగజారుడుతనానికి పరాకాష్ట అని మండిపడ్డారు. అంతేకాదు, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన కార్మికుల వైద్య ఖర్చులను కూడా ఈ అరకొర పరిహారంలోనే కోత విధించడం దారుణమని అన్నారు. ఇక ప్రమాదంలో కాలి బూడిదై ఆచూకీ దొరకని 8 మంది కార్మికుల కుటుంబాలను డెత్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పించుకున్న దుర్మార్గ ప్రభుత్వం ఇది అని విమర్శించారు. ఇది కేవలం ఒక ప్రమాదం కాదు, యాజమాన్యం నిర్లక్ష్యంతో జరిగిన సామూహిక హత్య అని హరీశ్‌రావు అన్నారు. ఫ్యాక్టరీలో భద్రతా ప్రమాణాలు గాలికొదిలేశారని విచారణలో ఆధారాలతో సహా స్పష్టంగా తేలిందని చెప్పారు. బాధితుల పక్షాన హైకోర్టులో కేసు వేసి, న్యాయస్థానం మొట్టికాయలు వేస్తే తప్ప పోలీసులు కదలలేదని హరీశ్‌రావు తెలిపారు. తూతూ మంత్రంగా ఎండీని అరెస్టు చేయడం, వెంటనే ఆయన బెయిల్ మీద బయటకు వచ్చేలా పరోక్షంగా సహకరించడం చూస్తుంటే.. ప్రభుత్వానికి, కంపెనీ యాజమాన్యానికి మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందాలు ఏమిటో అర్థం అవుతూనే ఉందన్నారు.

# శాస్త్రిపురం ఫ్లై ఓవర్ ప్రారంభం

హైదరాబాద్: హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలక అడుగుపడింది. నగరంలో మరో ఆర్‌వోబీ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. శుక్రవారం శాస్త్రిపురం రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ 71 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. సుమారు 490 మీటర్ల పొడవుతో, నాలుగు లైన్లలో ఫ్లై ఓవర్ జీహెచ్ఎంసీ నిర్మించింది. జీహెచ్ఎంసీ, సౌత్ సెంట్రల్ రైల్వేల సమన్వయంతో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టారు. శాస్త్రిపురం ఫ్లై ఓవర్ అందుబాటులోకి రావడంతో మైలార్ దేవ్‌పల్లి నుంచి ఫలక్‌నుమా మార్గంలో ప్రయాణం సులభతరం అయింది. ఉద్దమ్‌గడ్డ రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద ఏర్పడే ట్రాఫిక్ జామ్‌కు చెక్ పడనుంది. ప్రయాణ సమయం కూడా చాలా వరకు తగ్గనుంది. ఈ÷÷-లఓల్గ÷వర్ ద్వారా మైలార్‌దేవ్‌పల్లి, వట్టెపల్లి, ఫలక్‌నుమా, ఆర్టీసీ బస్ డిపో ప్రాంతాల మధ్య కనెక్టివిటీ మెరుగుపడింది.

# విమానాశ్రయ పరిధిలో నాయిస్ జోన్ ఎత్తివేత

హైదరాబాద్:హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వంటి విమానాశ్రయాల పరిసరాల్లో భవన నిర్మాణాలపై ఉన్న ఆంక్షలను సవరిస్తూ తెలంగాణ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. తెలంగాణ బిల్డింగ్ రూల్స్ 2012లో మార్పులు చేస్తూ జీవోఎంఎస్ నంబర్ 168 ద్వారా సవరణలను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ విమానాశ్రయాల పరిసర ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు సంబంధించి కీలక ఉత్తర్వులను జారీ చేసింది. ఎయిర్‌పోర్ట్ నాయిస్ జోన్ నిబంధనలలో మార్పులు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి, సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగపడనుంది. ÷మానాల రాకపోకల వల్ల కలిగే శబ్ద కాలుష్యం దృష్ట్యా, గతంలో నిర్మాణాలపై కఠినమైన నియంత్రణలు ఉండేవి. అయితే, మారుతున్న పట్టణాభివృద్ధి అవసరాలు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. నాయిస్ జోన్ ప్రభావిత ప్రాంతాల్లో నిర్మాణ అనుమతులపై ప్రభుత్వం ఇప్పుడు మరింత స్పష్టతనిచ్చింది. నాయిస్ జోన్ కిందకు వచ్చే ప్రాంతాల్లో భవనాల ఎత్తు, రకానికి సంబంధించి గతంలో ఉన్న కొన్ని అడ్డంకులను తొలగించారు. విమానాల శబ్దం వల్ల నివాసితులకు ఇబ్బంది కలగకుండా, భవన నిర్మాణంలో ధ్వని నిరోధక ప్రమాణాలను పాటించడాన్ని తప్పనిసరి చేసే అవకాశం ఉంది. ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, రియల్ ఎస్టేట్ వృద్ధికి ఆటంకం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏయే ప్రాంతాల్లో ఎలాంటి భవనాలు నిర్మించవచ్చో స్పష్టమైన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. ఈ ఉత్తర్వుల వల్ల ఎయిర్‌పోర్ట్ సమీపంలోని ప్రాంతాల్లో భూముల విలువ పెరగడంతో పాటు, నిర్మాణ రంగంలో పారదర్శకత పెరుగుతుంది. నిబంధనల్లో స్పష్టత రావడం వల్ల మున్సిపల్ అధికారుల వద్ద ప్లాన్ అప్రూవల్స్ త్వరగా పొందే అవకాశం ఉంది. గతంలో నాయిస్ జోన్ పరిధిలో ఏ నిర్మాణం చేపట్టాలన్నా అనేక సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యేవి. తాజా సవరణలతో ఆ సమస్యలు తొలగిపోనున్నాయి. శంషాబాద్, పరిసర ప్రాంతాల్లో కొత్త వెంచర్లు, బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి ఈ జీవో మార్గం సుగమం చేస్తుంది. విమానాశ్రయ పరిసరాల నియంత్రణ, పౌర భద్రతను సమన్వయం చేస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పట్టణీకరణ వేగంగా జరుగుతున్న తరుణంలో, ఇలాంటి సవరణలు నగరం అన్ని వైపులా విస్తరించడానికి దోహదపడతాయి. భవన యజమానులు, డెవలపర్లు ఈ కొత్త జీవో ప్రకారం తమ నిర్మాణ ప్రణాళికలను రూపొందించుకోవాలని అధికారులు సూచించారు.

# విమానాశ్రయ పరిధిలో నాయిస్ జోన్ ఎత్తివేత

హైదరాబాద్:హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వంటి విమానాశ్రయాల పరిసరాల్లో భవన నిర్మాణాలపై ఉన్న ఆంక్షలను సవరిస్తూ తెలంగాణ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. తెలంగాణ బిల్డింగ్ రూల్స్ 2012లో మార్పులు చేస్తూ జీవోఎంఎస్ నంబర్ 168 ద్వారా సవరణలను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ విమానాశ్రయాల పరిసర ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు సంబంధించి కీలక ఉత్తర్వులను జారీ చేసింది. ఎయిర్‌పోర్ట్ నాయిస్ జోన్ నిబంధనలలో మార్పులు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి, సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగపడనుంది. ÷మానాల రాకపోకల వల్ల కలిగే శబ్ద కాలుష్యం దృష్ట్యా, గతంలో నిర్మాణాలపై కఠినమైన నియంత్రణలు ఉండేవి. అయితే, మారుతున్న పట్టణాభివృద్ధి అవసరాలు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. నాయిస్ జోన్ ప్రభావిత ప్రాంతాల్లో నిర్మాణ అనుమతులపై ప్రభుత్వం ఇప్పుడు మరింత స్పష్టతనిచ్చింది. నాయిస్ జోన్ కిందకు వచ్చే ప్రాంతాల్లో భవనాల ఎత్తు, రకానికి సంబంధించి గతంలో ఉన్న కొన్ని అడ్డంకులను తొలగించారు. విమానాల శబ్దం వల్ల నివాసితులకు ఇబ్బంది కలగకుండా, భవన నిర్మాణంలో ధ్వని నిరోధక ప్రమాణాలను పాటించడాన్ని తప్పనిసరి చేసే అవకాశం ఉంది. ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో

, రియల్ ఎస్టేట్ వృద్ధికి ఆటంకం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏయే ప్రాంతాల్లో ఎలాంటి భవనాలు నిర్మించవచ్చో స్పష్టమైన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది.

# రాష్ట్రంలో ఎక్సైజ్ పాలసీలో మార్పులు

గుంటూరు: రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం నియంత్రణ, నాణ్యత విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో నాసిరకం మద్యం సేవించి అనేక మంది అనారోగ్యానికి గురయ్యారని, దాదాపు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో సరైన బ్రాండ్లు అందుబాటులో లేక ప్రజలు ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చుకుని తాగాల్సి వచ్చిందని విమర్శించారు. దేశంలోనే అతిపెద్ద మద్యం స్కామ్ వైసీపీ ప్రభుత్వంలోనే జరిగిందని, దాదాపు రూ.3,500 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మద్యం నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, చిత్తూరు ప్రాంతాల్లో అత్యాధునిక ల్యాబ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. మద్యం నాణ్యతను పరీక్షించి, ప్రజలకు హానికరంగా ఉన్న బ్రాండ్లను పూర్తిగా తొలగించినట్లు చెప్పారు. ప్రజలు విచ్చలవిడిగా మద్యం సేవించకుండా ఉండేందుకు వైన్ షాపుల్లో ప్రత్యేక గదుల (రూమ్) అనుమతులు కూడా ఇచ్చామని మంత్రి వివరించారు. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా మద్యం విధానంలో మరిన్ని మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

## ప్రతిష్టకు భంగం కలిగేలా పోస్టులు పెడితే ఎలా?

అమరావతి: ఇతరుల గౌరవ ప్రతిష్ఠలను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వైసీపీ సోషల్ మీడియా మాజీ ఇన్‌చార్జ్ సజ్జల భార్గవ్ రెడ్డి , ఇతర నిందితులది అనాగరిక, ఆటవిక ప్రవర్తన అని ఆగ్రహించింది. ఈ క్రమంలో భార్గవ్ రెడ్డిపై న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తనపై జారీ చేసిన ఎల్ఓసీని రద్దు చేయాలని కోరుతూ సజ్జల భార్గవ్ రెడ్డి వేసిన పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రుల కుటుంబ సభ్యుల ప్రతిష్

# ఎండాకాలం జాగ్రత్తలు తెలియజేయాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

: ఉదయం న్యూస్ , ఏప్రిల్ 17 : ఎండాకాలం నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే జాగ్రత్తలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు
సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ అర్బన్ ఆరోగ్య వైద్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్, వ్యాక్సిన్లు, ఓపీ రిజిస్టర్ పరిశీలించి.. సూచనలు చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీల రిజిస్ట్రేషన్, టీకాలు, మందుల పంపిణీపై ఆరాతీశారు. పలువురు పేషెంట్లతో మాట్లాడి .. వారి అనారోగ్య సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు. మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పరిశీలనలో వైద్యురాలు రేణుక, సిబ్బంది తదితరులు ఉన్నారు

# వాహనదారులకు కోసిగి లో డ్రైవింగ్ పై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రమేష్ రెడ్డి

ఉదయం న్యూస్ మా ప్రతినిధి :- కోసిగి

కోసిగి మండలంలో వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా, ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు కలిగించే అనధికార మార్పులు చేసిన వాహనాలు గుర్తించి కొన్ని వాహనాలలో మధ్యలో చెక్కలు అమర్చి కింద, పై భాగాలలో ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నట్లు అదేవిధంగా అనుమతి లేకుండా అధిక కాంతి వెలువడే రాజుణ లైట్లు అమర్చుకున్న వాహనాలను గుర్తించి, ఆయా లైట్లను కూడా తొలగించి, కోసిగి నుండి వివిధ గ్రామాలకు,ప్రధాన మరియు ఉపరహదారుల మలుపుల వద్ద గుంపులుగా పెరిగిన చెట్లు పొదలు మరియు ఇతర అడవి వృక్షావరణం కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్న ప్రదేశాలను గుర్తించి న్యారో రోడ్ల వద్ద ప్రమాద అవకాశాలు ఉన్న ప్రదేశాలలో రోడ్డు విజిబిలిటీ కు వీలుగా ఉండే విధంగా జెసిబి యంత్ర సహాయంతో చెట్లు పొదలు మొక్కలు తొలగించి ప్రమాదకరంగా ఉన్నటువంటి కనిపించడంతో ప్రయాణికుల భద్రతకు వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించి, భవిష్యత్తులో ఇలాంటి ఉల్లంఘనలు చేయవద్దని
ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ఇటువంటి తనిఖీలు కొనసాగించబడతాయి. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని ఎస్సై రమేష్ రెడ్డి సిబ్బంది తెలియజేశారు ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగించబడుతూ అవసరమైన ప్రదేశాలలో మరింత శుభ్రపరిచే పనులు చేపట్టి ప్రజల భద్రతను కాపాడుటకు చర్యలు తీసుకుంటున్నాం

# ఆర్ ఇ ఎస్ ఎస్ వి కళాశాల విద్యార్థులను, అభినందించిన కళాశాల కరస్పాండెంట్, మాజీ మంత్రివర్యులు, డాక్టర్ డియల్ రవీంద్రారెడ్డి

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

కాజీపేట మండలంలో ఇంటర్మీడియట్ ఫలితాలలో మొదటి ర్యాంక్,461,470. సాధించిన ఆర్. ఆర్. యస్. యస్.వి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్. డి.ఎల్ రవీంద్రారెడ్డి గారు, మరియు కళాశాల ప్రిన్సిపాల్ తవ్వా సుధాకర్ రెడ్డి గారు, ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రవీంద్రా రెడ్డి గారు మాట్లాడుతూ, పేద విద్యార్థుల, చదువుకోసమే తను కళాశాల నిర్మించినట్లు, విద్యార్థుల భవిష్యత్తు కోసం తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఈ సందర్భంగా కరస్పాండెంట్ విద్యార్థుల హామీ ఇవ్వడం జరిగింది. మండల స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులను అభినందించడం జరిగింది.

# ప్రతిభకు పేదరికం అడ్డుకాదు

ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు, ఏప్రిల్ 17:

ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి, జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా కలెక్టర్ నిషాంతి. టి ఈరోజు ఉదయం వారి తల్లిదండ్రులు, కళాశాల ప్రధానోపాధ్యాయులతో కలిపి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఐటిడిఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.
కఠోర శ్రమ, క్రమశిక్షణ ఉంటే అసాధ్యమైనది ఏదీ లేదని మన జిల్లా విద్యార్థులు నిరూపించారని, ప్రభుత్వ కళాశాలల్లో చదువుతూ కూడా రాష్ట్ర స్థాయి పోటీని తట్టుకుని నిలబడటం గర్వకారణమని విద్యార్థులందరూ ఇదే పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించి, జిల్లా పేరును నిలబెట్టాలన్నారు.
సమిష్టి కృషితోనే ఇంటర్మీడియట్ ఫలితాలలో అద్భుత విజయాలు సాధించారన్నారు.
ఇంటర్మీడియట్ ఫలితాలలో జిల్లా రాష్ట్ర స్థాయిలో 5 ర్యాంకు సాధించినందుకు గాను ఉపాధ్యాయులు, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.
గత సంవత్సరం 26 జిల్లాల్లో సెకండ్ ఇయర్ ఫలితాల్లో జిల్లా 20వ స్థానంలో ఉండేదని, ఈ ఏడాది సాధించిన 5వ స్థానం జిల్లా విద్యా రంగంలో ఒక గొప్ప ముందడుగన్నారు.
గతంలో ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో జిల్లా 14వ స్థానంలో ఉండేదని
ఈ అద్భుతమైన ప్రగతిని సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మరియు విద్యాశాఖ అధికారులకు అభినందనలు తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 100% ఉత్తీర్ణత సాధించడమే సంకల్ప్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఈ 50 రోజుల ప్రత్యేక కార్యక్రమం ద్వారా
పనివేళల మార్పుతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు పొడిగించడం,విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించేందుకు సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు అదనంగా స్టడీ అవర్స్‌ను కేటాయించిన
ఫలితంగా ఈ 50 రోజుల శిక్షణలో విద్యార్థుల మెరుగైన ఫలితాలకు మరియు జిల్లా సాధించిన విజయాలకు ఎంతో తోడ్పడిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫలితాలలో జిల్లా వ్యాప్తంగా అత్యుత్తమ ఫలితాలను సాధించిన కింది విద్యార్థులను జిల్లాలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ నిఘంటువులను, బహుమతిగా జ్ఞాపికలను అందజేసి అభినందించారు.

# చంద్రాకారం మోడల్ గురించి అవగాహనా

పత్తికొండ నూర్ (ఉదయంన్యూస్)

పత్తికొండ మండలంలో చిన్నహుల్తి మరియు పత్తికొండ గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ఏ. వెంకట రాముడు గారు ప్రకృతి వ్యవసాయంలో పాటించే పద్ధతుల గురించి రైతులకి తెలియజేయడం జరిగినది. ఇందులో భాగంగా మహానంది అనే రైతు రెండున్నర ఎకరాల పొలంలో ప్రకృతి వ్యవసాయం కింద చేపట్టే పద్ధతులైనా ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్, ఏటీఎం మోడల్ మరియు అర్ధ చంద్రాకారం మోడలను చేయించడం జరిగినది.
తొలకరి చినుకులకు ముందు సూర్యుని ఉష్ణోగ్రత బారి నుండి భూమిని కాపాడే విధంగా పైన తెలిపిన మోడల్ లను ఉపయోగించడం వలన భూమికి రక్షణ కవచంగా పనిచేస్తు భూసారం పెంచుతుంది అయితే మహానంది రైతు పొలంలో నూనె జాతి , పప్పు జాతి, గడ్డి జాతి, తీగజాతి ఆకుకూరలు కూరగాయలు వంటి 32 రకాల విత్తనాలను 15 కేజీలను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఒకేసారి పొలంలో వెదజల్లేరు ఈ విధంగా రైతులు పీఎండీఎస్ వేసుకోవడం వల్ల భూమిలో సహజ సిద్ధమైన నత్రజనిని కర్బన పదార్థం ఎక్కువగా ఉండే విధంగా తయారు చేసుకోవచ్చును మరియు భూమి సారవంతము పెరుగుతుంది ఈ పద్ధతులు పాటించడం వల్ల ఎరువుల వాడకం అవసరం లేకుండానే తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చును ముంచుకొస్తున్న ఎల్ నినో ప్రభావం నుండి పీఎండిఎస్ విధానం సమర్థవంతంగా ఎదుర్కోవడమే కాకుండా భూమిలో నీటి శాతం ఆవిరి కాకుండా రక్షణ కవచంగా ఉండి కలుపును అరికడుతుంది రైతులంతా ఈ పీఎండిఎస్ విధానాన్ని పాటించాలని తెలియచేయడం జరిగినది ప్రకృతి వ్యవసాయం సాగు చేసే రైతులు మరియు సిబ్బంది విధానాన్ని రైతులకు అందరికీ పరిచయం చేయడం జరుగుతుందని అలాగే ఎవరైనా రైతులు ఆసక్తి కలవారు సమీప గ్రామంలోని రైతు సేవా కేంద్రాలలో సిబ్బందిని కలిసి సంప్రదిస్తే ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ద్వారా రైతులకు వారి పొలంలోని చేసుకునే విధంగా పద్ధతులను తెలియజేసే విధంగా రైతులకు అందరూ అందుబాటులో ఉంటున్నారు కావున కావలసినవారు సంప్రదించగలరు ఈ యొక్క పద్ధతులు పాటించడం వలన పొలంలో నీటి ఎదుటి తట్టుకోవడానికి పంటలు సమృద్ధిగా పండే విధంగా ఎరువుల వాడకం తగ్గించి మరియు రైతులకి పెట్టుబడి తక్కువగా అవుతూ మంచి దిగుబడులు పెంచుకోవచ్చును ఈ విధానాలు పాటించడం వలన భూమిలోని సూక్ష్మజీవులను కాపాడుకొని నేలను సారవంతం చేసుకుని ఆరోగ్యకరమైన పంటలను పండించుకోవచ్చును ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎంకే శ్రీనాథ్ మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మల్లికార్జున ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగినది

# డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని బద్వేలు టిడిపి ఇన్చార్జిగా నియమిస్తే

## బద్వేలు నియోజవర్గం నుండి తిరుమలకు పాదయాత్రలు

## పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు మొక్కుబడి

బద్వేలు ఉదయం ప్రతినిధి

డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇంచార్జిగా నియామకం చేస్తే తిరుమలకు పాదయాత్రలు చేసేందుకు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు వెంకటేశ్వర స్వామికి మొక్కుకున్నారు ఇది ఇప్పుడు బద్వేల్ నియోజకవర్గం లో వైరల్ గా మారింది గత రెండు రోజులుగా బద్వేల్ నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో దాదాపు కొన్ని వందల మంది నాయకులు కార్యకర్తలు శ్రీ వెంకటేశ్వర స్వామికి మొక్కుకుంటున్నారు బద్వేలు టిడిపిలో చాలాకాలంగా ఇన్చార్జి విషయంపై కలకలం రేగుతుంది ప్రస్తుత టిడిపి ఇన్చార్జి రితీష్ రెడ్డి
డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి మధ్య ఇంచార్జ్ విషయంపై గత ఆరు నెలలుగా వివాదం నడుస్తుంది పార్టీ అధిష్టానం నిర్వహించిన ఐ వి ఆర్ సి సర్వేలో సూర్యనారాయణ రెడ్డికి మొగ్గు రావడంతో ఇన్చార్జి విషయంలో వివాధం మొదలైంది ఈ వివాదం ఇప్పటికీ అలాగే ఉంది ఇన్చార్జి విషయంలో టిడిపి అధిష్టానం సూర్యనారాయణ రెడ్డి వైపు మొగ్గు చూపుతుంది ఇది అందరికీ తెలిసిన విషయమే మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ ఇంచార్జి రితీష్ రెడ్డి లను వ్యతిరేకించే పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఇప్పుడు సూర్యనారాయణ రెడ్డి వద్దకు చేరారు దీంతో బద్వేల్ టిడిపి రెండు వర్గాలుగా చీలిపోయింది సూర్యనారాయణ రెడ్డికి డిసిసిబి చైర్మన్ పదవి రావడంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె కుమారుడు రితీష్ రెడ్డి పాత్ర ఏమాత్రం లేదని టిడిపి నాయకులు కార్యకర్తలు చౌబ్యంటార్ సూర్యనారాయణ రెడ్డి తన సొంత మద్దతుతో డిసిసిబి చైర్మన్ పదవి పొందారని చెబుతుంటారు రాష్ట్రంలోని ఒక మంత్రి పలువురు కాంట్రాక్టర్లు తెలుగుదేశం పార్టీలోని ముఖ్య నాయకులు సూర్యనారాయణ రెడ్డికి ఆ పదవి ఇప్పించారని చెబుతారు సూర్యనారాయణ రెడ్డి కూడా అధిష్టానం ఆదేశిస్తే బద్వేల్ టిడిపి ఇంచార్జ్ వధవి తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇప్పటికే పలుమార్లు ఆయన చెప్పడం జరిగింది

# మఠాధిపతులకు ఆహ్వానం ..

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి మండలం రుద్రకోట గ్రామం నందు నూతన ఆలయం శ్రీ గోవిందమాంబ సమేత జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవస్థానం మరియు నూతన శిలా విగ్రహ, ధ్వజస్తంభం, శిఖర కలశ, మహా యంత్ర ప్రతిష్టలు, మహా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమానికి కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఈ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి విచ్చేయనున్న శ్రీ వీరబ్రహ్మ క్షేత్రం (కందిమల్లాయపల్లె) జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 8వ తరం 12వ మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర ధర్మజ వేంకటాద్రి స్వాములవారు మరియు
శ్రీ వీర బ్రహ్మ క్షేత్రం (కందిమల్లాయపల్లె )జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి పౌత్రి (మనవరాలు) జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవిమఠం మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర శివకుమార స్వాములవారు , ఇరువురి మఠాధిపతుల చేతుల మీదుగా 20/04/2026 ఉదయం 10:35 నుండి 10:56 నిమిషాల లోపు మఠాధిపతుల సువర్ణ హస్తాలచే మహా యంత్ర ప్రతిష్ట మహోత్సవం , శిలా విగ్రహ ప్రతిష్టలు, ధ్వజస్తంభం, శిఖర కలశ ప్రతిష్ట మహోత్సవం జరుగును . 11 గంటల నుండి మఠాధిపతులచే ప్రవచన ఉపన్యాసములు , మఠాధిపతులచే భక్తులకు ఆశీర్వచనములు ,11 గంటల 30 నిమిషాల నుండి విగ్రహములకు ప్రాణ ప్రతిష్ట, దృష్టి స్థాపన , కుంభ దర్శనము, గో దర్శనము, జ్వాలా దర్శనం , 12:30 గంటలకు మఠాధిపతులచే మొదటి పూజా కార్యక్రమం కావున స్వామి వారి అమ్మవారి భక్తులందరూ కూడా
ఈ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనగలరు.

# బండెల దొడ్డి స్థానంలో మరుగుదొడ్లు ఏర్పాటు.

ఉదయం న్యూస్ రుద్రవరం.

మండల కేంద్రంలోని అమ్మవారి శాల నాలుగు రోడ్ల కూడలి సమీపంలో ఉన్న బండెల దొడ్డి స్థానంలో నూతన మరుగు దొడ్లను నిర్మించేందుకు గురువారం గ్రామ పెద్దలు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే గ్రామంలో పూర్వం నుండి ఉన్న బండెల దొడ్డి స్థానంలో ప్రయాణికుల సౌకర్యార్థం పంచాయతీ నిధులతో మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో గ్రామ పెద్దలు జెసిబి సహాయంతో బండెల దొడ్డిని పడగొట్టారు.తాత్కాలిక అనుమతులు మాత్రమే ఇచ్చాము. గ్రామంలో ఉన్న పురాతన రెడ్డి చావిడి ని గ్రామంలో త్వరలో జరగబోయే పెద్దమ్మ జాతరను దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యార్థం గ్రామ పెద్దల కోరిక మేరకు తాత్కాలికంగా రెడ్డి చావిడిని పడగొట్టి బయలు ప్రాంతం చేయడానికి మాత్రమే తాత్కాలిక అనుమతులను ఇవ్వడం జరిగిందని, గ్రామ చావిడి స్థలంలో నూతనంగా ఎలాంటి కట్టడాలకు ఎవరికి అనుమతులు ఇవ్వలేదని తహసీల్దారు నాగ వీణ తెలిపారు.

# ఎస్సీ కాలనీలో నీటి సమస్యను పరిష్కరించాలని సచివాలయం వద్ద ధర్నా చేపట్టిన కాలనీవాసులు

తుగ్గలి:ఉదయం న్యూస్:

తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో గల ఎస్సీ కాలనీ నందు నీటి వసతి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి సమస్యను పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎటువంటి చర్యలు చేపట్టలేదని కాలనీవాసులు తెలియజేశారు.శుక్రవారం రోజున సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శ్రీరాములు కాలనీవాసులతో కలసి నీటి సమస్యను పరిష్కరించాలని సచివాలయం వద్ద ఖాళీ బిందెలతో ధర్నాను నిర్వహించారు.ఎస్సీ కాలనీకు నీటి సరఫరాను చేసే వరకు ధర్నాను ఆపేదిలేదని వారు తెలియజేశారు. ధర్నా విషయం తెలుసుకున్న పత్తికొండ శాసనసభ్యులు కే.యి శ్యాంబాబు నీటి సమస్యను పరిష్కరించాలి అధికారులకు ఆదేశాలు జారీ చేయడంలో జొన్నగిరి పంచాయితీ డెవలప్మెంట్ ఆఫీసర్ నారాయణస్వామి స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో నీటి సమస్యలను పరిష్కరించారు. ఎమ్మెల్యే చొరవతో కాలనీకు నీటి సరఫరా జరగడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# విద్యార్థి నాయకుల పైన తప్పుడు కేసులు కట్టిన చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ ఎస్సై సీఐల పై చర్యలు తీసుకోవాలి

## తప్పుడు ఫిర్యాదు చేసిన ఆర్ జెడి శ్యాముల్ డీఈవో శంషుద్దీన్ లపై శాకపరమైన చర్యలు తీసుకోవాలి

## ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య జిల్లా పరిపాలన అధికారుల కు విజ్ఞప్తి

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

కడప జిల్లా వ్యాప్తంగా ఆర్ సి ఎం విద్యాసంస్థలలో ప్రభుత్వ ఎయిడెడ్ పోస్టుల భర్తీ విషయంలో 2023 24 25 సంవత్సరంలో అనేక అక్రమాలతో పాటు ఆర్థిక లావాదేవీలు ఎయిడెడ్ పోస్టుల అమ్మకాలతో జరిగాయని వీటి పైన చర్యలు తీసుకోండి అని జిల్లాలోని విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి అనేక దఫాలుగా వినతి పత్రాలు ఉద్యమాల రూపంలో అక్రమాలపై తెలియజేయడం జరిగిందని అలాగే ఆర్జెడి శ్యాముల్ పాఠశాలల విద్య సంయుక్త సంచాలకులుగా వచ్చినప్పటి నుండి ఇంకా అవినీతి అక్రమాలు ఎక్కువగా వెలుగు చూస్తున్నాయని డబ్బు పెట్టండి పని చేసుకోండి అనేది ఆర్జెడి శ్యాముల్ గారి యొక్క లక్షణం అలాగే జిల్లాలో మరియు రాయలసీమ ప్రాంతంలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యకు చట్టాన్ని పాటించలేదని కనీస వసతులు గాని సదుపాయాలు గాని లేవని అధిక ఫీజులే ధ్యేయంగా పనిచేస్తున్నాయని ప్రభుత్వ పాఠశాలలందు అరాకుర వసతులు ఉన్నాయని కొంతమంది ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యా ప్రమాణాలు నేర్పించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆర్ సి ఎం పోస్టులలో జిల్లా ట్రెజరీ అధికారి అనేక అవకతవకలు జరిగాయి జిల్లా డీఈఓ గారు ఒక లెటర్ ఇవ్వాలి ఇస్తే వారి జీతాలు ఆపుతామని చెప్తే జిల్లా డీఈవో శంషుద్దీన్ కడప మర్యాపురంలోని బిషప్ హౌస్ కు పోయి ఆయనతో మాట్లాడుకుని తన ప్యాకేజ్ ని నిర్ణయించుకోవడం జరిగిందని తర్వాత విద్యార్థి నాయకుడైన ఓబులేష్ కత్తి అనే నాకు ఫోన్ చేసి మీరు జిల్లా కలెక్టర్ కు చేసిన ఫిర్యాదు గాను ఆర్సీఎం బిషప్ గారు మీతో మాట్లాడతారు మీకు కూడా ఒక ప్యాకేజీ ఇస్తారని చెప్పేసి నన్ను అవినీతికి ఉసిగొల్పే ప్రయత్నం చేస్తే నేను తలగకోకుండా బాధితులకు న్యాయం జరగాలని అవినీతి మార్గంలో ఉపాధ్యాయ పోస్టులు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని ఉద్యమాలకు పిలుపునిస్తే సమాచారము హక్కు చట్టం అడిగితే ఇతనిని ఎలాగైనా తుదముట్టించాలని అక్రమ కేసుల్లో బలి చేయాలని ఒక కుట్ర పని వారి దగ్గర ఉన్న డబ్బులతో చిన్నచౌక్ ఎస్ఐ సీఐ గారిని ఉసిగొల్పి నా పైన ఒక తప్పుడు ఫిర్యాదుతో ఆర్జెడి శ్యాముల్ తప్పుడు కేసు నమోదు చేర్పించడం జరిగింది . దీనిని విచారణ చేయండి అని చెప్పేసి రాయలసీమ కర్నూల్ రేంజ్ డి ఐ జి గౌరవ కోయ ప్రవీణ్ సార్ గారిని అలాగే కడప జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నచ్చేకేతన్ విశ్వనాథ్ గారిని ప్రొద్దుటూరు పట్టణంలో 12 2025 డిసెంబర్ నెలలో కలిసి నాకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేయడం జరిగింది అలాగే ఈ విషయాన్ని నాకు తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ గారికి వాట్స్‌అప్ ఫిర్యాదు చేయడం జరిగింది అలాగే దువ్వూరు స్టేట్ బ్యాంక్ నందు డిసెంబర్ 2 2025 వ తారీఖున నేను అక్కడ గడిపిన సిసి ఫుటేజ్ లను ఇవ్వడం జరిగింది అలాగే ప్రాథమిక విచారణలో ఆర్జెడి కార్యాలయం నందు రెండవ తారీకు డిసెంబర్ 2025 నేను ఉన్నాను లేదో తేల్చకోకుండా తప్పుడు ఎఫ్ ఐ ఆర్ 383/2025 క్రింద కొంతమంది విద్యార్థి సంఘాల నాయకులు ధర్నా చేసి అక్కడ దొంగతనానికి పాల్పడ్డారని తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఎంతవరకు సబబు జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు తెలియజెప్పాలని ఒక అవినీతి అధికారికి కొమ్ము కాయడానికి వారిచ్చే డబ్బు కోసం ఎటువంటి తప్పు చేయని విద్యార్థి నాయకుల పైన మరియు ఎటువంటి సంఘటనలో పాల్గొనాలని నాపైన తప్పుడు కేసు నమోదు

# బ్రహ్మ రథోత్సవాన్ని పరిశీలిస్తూ సూచనలు ఇస్తున్న మఠాధిపతి

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

ఈనెల అనగా ఏప్రిల్ 23వ తేదీ నుండి జరగనున్న బ్రహ్మంగారి ఆరాధన గురు పూజ మహోత్సవాల్లో భాగంగా 27వ తేదీ బ్రహ్మ రథోత్సవం జరుగును అట్టి బ్రహ్మ రథోత్సవానికి మరమ్మత్తులు నిర్వహిస్తున్న దృశ్యం దగ్గరుండి పర్యవేక్షిస్తున్న మఠాధిపతులు శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాములవారు ??

# మాజీ సర్పంచ్ బాలస్వామి మృతి పలు నేతలు సంతాపం

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

బ్రహ్మంగారిమఠం మండల మద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సోమిరెడ్డి శ్రీపల్లె మాజీ సర్పంచ్, మండల కోఆప్షన్ సభ్యులు సోమిరెడ్డిపల్లె బాలస్వామి గురువారం మృతి చెందారు ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంగా ఉండి మంచానికే పరిమితమై ఉన్నారు ఈయన మరణ వార్త తెలుసుకొని ఆయన భౌతిక కాయానికి మండల,ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలేకాం పల్లె వీరనారాయణరెడ్డి, మండల అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి,పోచంరెడ్డి, పాలరామిరెడ్డి,వైయస్సార్సీపి నాయకుడు సిద్ధారెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ సాంబశివరెడ్డి, వైసీపీ నేత ఎత్తపు వెంకటసుబ్బారెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని తెలియజేశారు. అనంతరం బాలస్వామి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# నాసిరకంగా జాతీయ రహదారి పనులు పడిపోయిన సిమెంటు లారీ :

ఏపివైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

బద్వేలు నెల్లూరు జాతీయ రహదారి ఎన్ హెచ్ 67 రహదారి నిర్మాణం నాసిరకంగా పనులు జరిగాయని అఖిల భారత యువజన సమాఖ్య కడప జిల్లా అధ్యక్షులు పెద్దల్లపల్లి ప్రభాకర్ ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ బద్వేలు నెల్లూరు జాతీయ రహదారి పనులు తొందరగా పూర్తి చేసి రహదారి ప్రారంభించాలనే తొందరలో పనులు నాసిరకంగా చేయడం వళ్ళ ఎన్హెచ్67 రహదారిపై అనేక చోట్ల రోడ్లు కృంగిపోవడము కల్వర్టు లు కృంగిపోవడము రోడ్డు నేర్రెలుబారడం వంటివి జరగడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. ఈరోజు ఉదయం మడకలవారిపల్లి దగ్గర సిమెంటు లారీ సైడ్ కు దిగడంతో కల్వర్టు కృంగి లారీ బోల్తా పడటం జరిగింది . అదేవిధంగా మైదుకూరు మండలం తువపల్లె ఫ్లైఓవర్ మధ్యలో రోడ్డు నేర్రెలు భారీ ఇప్పటికి రోడ్డు బ్లాక్ లో ఉంది. రోడ్డు పూర్తి చేయాలనే తొందరలో సూచిక గుర్తులు సరిగా లేకుండా కల్వర్టు నిర్మాణం సరిగా పూర్తి చేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహించారని ఆయన అన్నారు. ఎన్ హెచ్ 67 జాతీయ రహదారులకు బ్రహ్మంగారుమఠం మండలం రేకలకుంట పంచాయతీ లో భూములు కోల్పోయిన రైతులకు కొంతమందికి నేటికీ పరిహారం అందలేదు. వీటిపైన రెవెన్యూ అధికారులు గానీ జాతీయ రహదారుల అధికారులు గానీ భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయడంలో కాలయాపన చేస్తూ రైతులకు మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తక్షణమే నాసిరకంగా పనులు చేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని అదేవిధంగా జాతీయ రహదారి కి కేటాయించిన భూముల్లో లబ్ధిదారులకు రావాల్సిన పరిహారాన్ని ఇప్పటికైనా అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. నాసిరకంగా పనులు చేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోకపోతే ఆందోళనలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. నాయకులు రామకృష్ణ, మునిరత్నం పాల్గొన్నారు.

# మైదుకూరులో అగ్నిమాపక వారోత్సవాలు

కడప బ్యూరో (మైదుకూరు) ఉదయం ప్రతినిధి

అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 2026లో భాగముగా 4వ రోజు కేంద్రాధికారి శ్రీ ఎస్.అన్వర్ భాష గారి ఆధ్వర్యంలో మైదుకూరు కేంద్రం నుండి బయలుదేరి బద్వేల్ రోడ్డు నందు ఉన్న శ్రీ శాంతినికేతన్ హైస్కూల్ నందు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కరపత్రాలు పంచి అగ్ని ప్రమాదం జరిగినప్పుడు బహుళ అంతస్తులు ఏ విధంగా బయటికి రావలెను, పొగ గదిలో చిక్కుకున్న వారిని ఎలా బయటికి తీసుకొని రావలెను నీళ్లలో పడిన వాళ్లను ఎలా రక్షించవలెను మరియు గ్యాస్ ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రెస్క్యూ మెథడ్స్ , సి పి ఆర్ ప్రయోగపూర్వకంగా చూపించడం అయినది.ఈ కార్యక్రమం నందు హెడ్మాస్టర్ మదన్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ కోటి, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, మరియు అగ్నిమాపక సిబ్బంది పాల్గొనడం అయినది .ఏదైనా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 101, 8790201101 ఉ 9963737634 కు ఫోన్ చేయమని తెలిపారు

# వైయస్ జగన్ విదేశాలకు వెళ్లేందుకు సిబిఐ కోర్టు గ్రీన్ సిగ్నల్....

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విదేశాలకు వెళ్లేందుకు కోసం సిబిఐ ప్రత్యేక కోర్టులో ఊరట లభించింది.జగన్ విదేశీ పర్యటనకు వెళ్లేందుకు ధర్మాసనం అనుమతినిచ్చింది.ఈనెల 20వ తేదీ నుంచి మే నెల 15వ తేదీ వరకు సుమారు రెండు వారాలపాటు జగన్మోహన్ రెడ్డి యూరప్, యూకే దేశాలలో పర్యటించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే కేసుల నేపథ్యంలో దేశం దాటిపోతున్న నిబంధన మేరకు ఆయన సిబిఐ కోర్టును ఆశ్రయించారు. జగన్ తన కుటుంబ సభ్యులతో కలిసి వ్యక్తిగత పర్యటన నిమిత్తం విదేశాలకు వెళ్లేందుకు అనుమతి కోరుతూ సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

కొన్ని నిబంధనలతో గ్రీన్ సిగ్నల్

దీంతో ఈ పిటిషన్ పై విచారణ జరిపిన కోర్టు కొన్ని నిబంధనలతో ఈ విదేశీ పర్యటనకు అంగీకరించింది.తన పర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ ,బస చేసే ప్రదేశాల వివరాలు ఫోన్ నెంబర్లను సిబిఐ కి కోర్టుకు సమర్పించాలని సూచించింది.అలాగే పర్యటనకు సంబంధించి ఒక లక్ష పూచికత్తుగా సమర్పించాలని కోర్టు పేర్కొంది . అంతేకాకుండా విదేశాల నుంచి తిరిగి వచ్చిన వెంటనే కోర్టుకు హాజరుకావాలని ,ఒకవేళ నేరుగా రాలేక పోతే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరై తన రాకను ధృవీకరించాలని న్యాయమూర్తి ఆదేశించినట్లు తెలుస్తోంది.

గతంలోనూ ఇదే మాదిరి

కాగా గతంలోనూ జగన్ విదేశాలకు వెళ్ళినప్పుడు ఇలాంటి అనుమతులనే కోర్టు ద్వారా తీసుకున్నారు. కానీ ఈసారి సిబిఐ కోర్టు మరింత పకడ్బందీగా షరతులను విధించింది.

# బిజెపి పెట్టిన 131 వ రాజ్యాంగ సవరణ సమాఖ్య వాదం పై దాడి.

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

2026 ఏప్రిల్ 17వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు కడప స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపి ఎం జిల్లా కార్య దర్శి జి.చంద్రశేఖర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.రామ్మోహన్, వి.అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు కే.శ్రీనివాసు రెడ్డి, బి.దస్తగిరి రెడ్డి పాల్గొన్నారు.

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి ఎన్.డి.ఏ. ప్రభుత్వం నిన్న పార్లమెంటులో ప్రవేశ పెట్టిన 131 వ రాజ్యాంగ సవరణ దేశ సమైక్య వాదం పై దాడి చేసే విధంగా ఉందని విమర్శించారు. రాష్ట్రాల ప్రజాస్వామ్య హక్కులను బలహీన పరుస్తున్న డీ- లిమిటేషన్ బిల్లు జనగణన జరిగిన తర్వాతనే పెట్టాలని వారు తెలిపారు. మహిళా రిజర్వేషన్ పేరిట డి లిమిటేషన్ బిల్లు రాజకీయ మయోపాయంగా ప్రవేశపెట్టాలని దీని దేశ ప్రజలందరూ తిప్పి కొట్టాలన్నారు. గతంలో మండల కమిషన్, సచార్ కమిషన్, రంగనాథ కమిషన్ దేశంలోని ప్రజల వాస్తవ స్థితిగతులపై సిఫారసులు కేంద్ర ప్రభుత్వానికి రాతపూర్వకంగా ఇచ్చారని, వాటిలో ఏ ఒక్క సిఫారసుకూడా పరిగణలోకి కేంద్రలో కొలువుతీరిన బిజెపి, ఎన్డీఏ ప్రభుత్వం తీసుకోవడం లేదని విమర్శించారు. డీ-లిమిటేషన్ బిల్లుతో సంబంధం లేకుండానే 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు 2023 లోనే 106వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంటు ఆమోదం పొందిందని గుర్తు చేశారు. దానిని 2029 లో జరగబోయే 19వ సార్వత్రిక ఎన్నికల్లో అమలు చేయాలని వారు కోరారు. 2026 -2027 జనగణన పూర్తయ్యాక నియోజకవర్గం బిల్లు ప్రవేశపెట్టాలని అప్పుడు మాత్రమే అది శాస్త్రీయ పద్ధతిలో ఉంటుందని వారు తెలిపారు. లేకుంటే దక్షిణాది రాష్ట్రాలపై ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యం చట్టసభల్లో ప్రస్ఫుటిస్తుందని ఇది రాజకీయ సామాజిక న్యాయానికి పూర్తి విరుద్ధమని రాజ్యాంగ నిర్మాతలు కోరుకున్న విధానానికి భిన్నమైనదని వారు తెలిపారు.

# వైయస్ఆర్సీపీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా బోగిరెడ్డి సిద్ధారెడ్డి

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

బ్రహ్మంగారిమఠం మండలం సోమిరెడ్డి పల్లి పంచాయితీ మద్దిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన భోగి రెడ్డి బాల సిద్ధారెడ్డి (జీజీడీ)గారిని నియమించిన వైస్సార్సీపీ పార్టీ అధిష్టానం. ఈ సందర్భంగా సిద్ధారెడ్డి మాట్లాడుతూ నన్ను గుర్తించి పార్టీ అధిష్టానం ఈ పదవిని ఇచ్చినందుకు నేను మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి,ఎం పి అవినాష్ రెడ్డి కి, మాజీ ఎమ్మెల్యే రఘురామి రెడ్డి కి, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు పోచమ రెడ్డి రవీంద్రానాథ్ రెడ్డి కి, జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామగోవింద రెడ్డి,ధన్యవాదాలు అని వైయస్సార్సీపి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడతానని అన్నారు

# వైయస్ఆర్సీపీ జిల్లా రైతు విభాగం జనరల్ సెక్రటరీగా మస్తాన్

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

బ్రహ్మంగారిమఠం మండలం,రాజుపేట గ్రామానికి చెందిన ఆర్. చిన్న మస్తాన్ కు వైఎస్ఆర్సిపి జిల్లా రైతు విభాగం జనరల్ సెక్రటరీగా వైయస్సార్సీపి అధిష్టానం నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పార్టీ రాష్ట్ర నాయకులు నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి,ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డిగారికి,ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి గారికి, వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షుడు పోచమ రెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి కి,స్థానిక వైఎస్ఆర్సిపి మండల నాయకులశీదరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.అలాగే వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధి కోసం తన వంతు ఎనలేని కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

# రఘురామీ రెడ్డిని సన్మానించిన వైకాపా నేతలు

కడప బ్యూరో మైదుకూరు ఉదయం ప్రతినిధి

వైఎస్ఆర్సిపి క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు శ్రీ ఎస్ రఘురాం రెడ్డి గారి నివాసం యందు శుక్రవారం ఉదయం వైఎస్ఆర్సిపి వాణిజ్య విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాల ఎల్లయ్య తన నియామకానికి సకరించిన పెద్దాయన కు కృతజ్ఞతగా ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి పివి రాఘవరెడ్డి మరియు కాజీపేట మండల కన్వీనర్ డి మురళీమోహన్ రెడ్డి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పాలకొలను లక్ష్మీనారాయణ రెడ్డి వైసీపీ రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు జి నాగిరెడ్డి బి కొత్తపల్లి గ్రామపంచాయతీ వైసీపీ నాయకులు పాలకొలను దస్తగిరి రెడ్డి మరియు జంపన చంద్రశేఖర్ రెడ్డి మరియు తవ్వ ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# మైదుకూరు పట్టణం కడప రోడ్డులో నాసిరకంగా డ్రైనేజీ పనులు..

కడప బ్యూరో (మైదుకూరు) ఉదయం ప్రతినిధి

వైసీపీ యువనేత భరత్ కుమార్ రెడ్డి, కడప జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఏవి రమణ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డ్రైనేజీ పనులు మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణ లేకుండా సివిల్ఇంజనీర్ పర్యవేక్షణ లేకుండా పనులు చేస్తున్నారన్నారు.

కడప రోడ్డులో జరుగుతున్న డ్రైనేజీ పనులను ఇప్పటివరకు ఏ అధికారి కనీసం కన్నెత్తి చూడలేద అన్నారు.. ఒకచోట నాలుగు అడుగులు మరోచోట రెండు అడుగులు మాత్రమే డ్రైనేజీ కాలువ నిర్మాణం చేస్తున్నా రన్నారు. మున్సిపాలిటీ అధికారులను అడిగితే పొంతన లేని సాకులు చెబుతున్నా రన్నారు. కాంట్రాక్టర్ ఇష్టం వచ్చిన రీతిలో నిర్మాణాలు చేస్తుంటే అధికారులు వత్తాసు పలుకుతున్నా రన్నారు.. కడప జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఏ వి రమణ మాట్లాడుతూ.. కడప రోడ్డులో జరుగుతున్న కాలువల అవినీతి నిర్మాణాల కు అధికారులు వత్తాసు పలుకుతున్నారు..గ్రామపంచాయతీ గా ఉన్న సమయంలో మూడున్నర అడుగుల వెడల్పు పొడవుతో డ్రైనేజీ కాలువ ఉండే దన్నారు. ప్రస్తుతం రెండు అడుగుల హైట్ తో కింద పునాది నిర్మాణం లేకుండా నిర్మాణం చేస్తున్నా అన్నారు. జిల్లా కలెక్టర్ చొరవచూపి అధికారులపై కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాల నీ డిమాండ్ చేశారు. పన్నులు పెంచారు గాని మౌలిక సదుపాయాలు పెంచే బాధ్యత అధికారులకు లేదా.. డ్రైనేజీ నిర్మాణం నాణ్యతగా చేపట్టకపోతే ప్రజా సంఘాలు రైతు సంఘాలు స్థానికులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతాం అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## క్రమశిక్షణ కోసం బెత్తంతో కొట్టడం నేరం కాదు:

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

పాఠశాలల్లో విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టేందుకు ఉపాధ్యాయులు చేసే ప్రయత్నాలను నేరంగా పరిగణించలేమని కేరళ హైకోర్టు స్పష్టం చేసింది. క్రమశిక్షణలో భాగంగా విద్యార్థిని బెత్తంతో కొట్టిన ఉపాధ్యాయుడిపై నమోదైన క్రిమినల్ కేసును కోర్టు కొట్టివేసింది (ుఖుంష్ట). ఈ మేరకు జస్టిస్ సి. ప్రదీప్ కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.తిరువనంతపురంలోని ఒక పాఠశాలలో విద్యార్థి సరిగ్గా ప్రవర్తించలేదని, ఉపాధ్యాయుడు స్టాఫ్ రూమ్‌లో బెత్తంతో కొట్టాడన్న ఆరోపణపై పోలీసులు కేసు నమోదు చేశారు. సదరు ఉపాధ్యాయుడిపై భారతీయ న్యాయ సంహిత ( బి ఎన్ ఎస్) మరియు జువైనల్ జస్టిస్‌జేజే (జేజే ) యాక్ట్ కింద తీవ్రమైన సెక్షన్లు నమోదు చేశారు. దీనిని సవాలు చేస్తూ ఉపాధ్యాయుడు హైకోర్టును ఆశ్రయించారు. కేసును విచారించిన కోర్టు ఉపాధ్యాయుడు ఉపయోగించిన బెత్తం' ( కానీ) చట్టప్రకారం ప్రమాదకరమైన ఆయుధం కాదని పేర్కొంది. విద్యార్థికి సంబంధించిన మెడికల్ రిపోర్టులను పరిశీలించగా, ఒంటిపై ఎటువంటి తీవ్రమైన గాయాలు లేవని తేలింది. అలాగే ఘటన జరిగిన చాలా రోజుల తర్వాత ఆసుపత్రికి వెళ్లడాన్ని కోర్టు తప్పుబట్టింది. ఉపాధ్యాయుడు విద్యార్థిని క్రూరంగా వేధించాలనే ఉద్దేశంతో కాకుండా, కేవలం క్రమశిక్షణ కోసమే శిక్షించారని, ఇందులో ఎటువంటి 'మెన్స్ రియా' (నేరపూరిత ఆలోచన) లేదని ధర్మాసనం అభిప్రాయపడింది."ఉపాధ్యాయులకు విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచేందుకు పరిమిత అధికారం ఉంటుంది. ఆ చర్యలు సదుద్దేశంతో (బోనఫైడ్) కోపం లేదా క్రూరత్వం లేకుండా చేసినప్పుడు అవి నేరం కిందకు రావు," అని కోర్టు స్పష్టం చేసింది. ఇలాంటి కేసులను కొనసాగించడం వల్ల ఎటువంటి ప్రయోజనం లేదని చెబుతూ ఉపాధ్యాయుడిపై ఉన్న అన్ని చట్టపరమైన చర్యలను కోర్టు రద్దు చేసింది.

## మాజీ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ఉదయం న్యూస్ దేవనకొండ ఏప్రిల్ 17

మండలం పరిధిలోని తెర్నేకల్ గ్రామం లో కర్నూల్ లోని సుశీల నేత్రాలయం డాక్టర్ సుధాకర్ సహకారం తో మాజీ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్ వారి ఆధ్వర్యంలో లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామం లో ఎక్కువ గా కంటికి సంబందించిన సమస్య లతో ఇబ్బంది పడుతున్నారు అని తెలిసి సుశీల నేత్రాలయం అధినేత డాక్టర్ పి సుధాకర్ గారితో చర్చించిన వెంటనే వైద్య శిబిరం ఏర్పాటు చేద్దాం అని మాట ఇవ్వడం తో మాట ప్రకారం ఈరోజు తెర్నేకల్ గ్రామం లో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది చూయించుకున్నారు. అవసరం అయినా వాళ్లకు ఐ డ్రాప్స్ ఇచ్చారు. అవసరం అయినా వాళ్లకు దారిదాపు గా 40 మందికి ఆరోగ్య శ్రీ కింద ఆపరేషన్ ఉచితంగా సుశీల నేత్రాలయం లో వైద్యం చేయటానికి రెఫర్ చేసారు అదే రోజే 14 మందిని ఆపరేషన్ నిమిత్తం కర్నూల్ సుశీల నేత్రాలాయ ఆసుపత్రి కి తీసుకెళ్లారు.. ఈ కార్యక్రమం లో సుశీల నేత్రాలయం యాజమాన్యం పీఆర్వో రవి ,అప్తాలమిస్ట్ అయ్యా స్వామీ పాల్గున్నారు.మరియు గ్రామ ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు మాజీ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్ కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# ఆదర్శ మున్సిపాలిటీగా రాయచోటి

రాయచోటి ,ఏప్రిల్ 17: (ఉదయం ప్రతినిధి)

మున్సిపాలిటీలలో మౌలిక వసతులను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తుందని, అందుకు మున్సిపల్ సిబ్బంది కూడా మెరుగ్గా సహాయ చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తన సిబ్బందితో కలిసి పలు వార్డులలో పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో కంటే రాయచోటి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.
రాయచోటి మున్సిపల్ పరిధిలోని 12 వ వార్డు రెడ్డీస్ కాలని నందు ముస్సిపాల్ ఏఈ కిరీటి,హెల్త్ అసిస్టెంట్ నరసింహ,సెక్రెటరీ రామ్మోహన్ రెడ్డి ఇతర సిబ్బంది తో కలిసి మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక టీడీపీ ఇంచార్జీ కటారు మదన్ కుమార్,కొన్నిపాటి వెంకటరమణ ,సతీష్ లు కలిసి ప్రతి విధిలో పర్యటించి ప్రజలు పడుతున్న ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రధానంగా డ్రైనేజీ సమస్య అధికంగా ఉన్నటువంటి విధులలో పరిష్కారానికి చర్యలు చేపట్టాలను కమిషనర్ ను కోరారు.వర్షాలు వస్తే డ్రైనేజీలో పోకుండా నివాసాల్లోకి వస్తాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.వెలిగల్లు జలాశయం నీటి సరఫరా నాలుగు రోజులు లేదా వారానికి ఒక సారి వస్తున్నాయని వారి దృష్టికి తీసుకువచ్చారు.అదే విధంగా శానిటేషన్ సిబ్బంది కూడా కాలువలు శుభ్రం చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు వాపోయారు.ఒక చేతి పంపులో నీరు ఉన్నాయని వాటికి మరమ్మతులు చేస్తే కొంచమైనా నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.మరొక చోట ఉన్నటువంటి చేతి పంపులో పుష్కలంగా నీరు ఉన్నాయని మోటారు వేసి ఒక ట్యాంక్ ఏర్పాటు చేస్తే ఆ చుట్టూ ప్రక్కల ఉన్నటువంటి ప్రజలు ఆంటీని సద్వినియోగం చేసుకుంటారని ఆదిశగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.అదే విధంగా బిల్డింగ్ నిర్మాణాల వెస్ట్ మట్టిని ఎప్పటికప్పుడు తొలగించకుండా సాటి నివాస ప్రజలకు ఇబ్బందులు పెడుతున్నారని ఆయన ఎదుట తెలిపారు.కొన్న రోడ్లు అయితే అధ్వాన్నంగా ఉన్నాయని వాటిని స్థానాలలో నూతన రోడ్లు,లేక దెబ్బ తిన్న చోట్ల మరమ్మతులు చేయాలని వారికి విజ్ఞప్తి చేశారు.సానుకూలంగా స్పందించిన కమిషనర్ ప్రతి సమస్యను కూడా పరిష్కరిస్తామని ప్రజలకు భరోసా నిచ్చారు.డ్రైనేజీ సమస్యలు అధికంగా ఉన్నాయని ఒక ప్రణాళిక బద్దంగా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.విధి లైట్లు లేని చోట్ల లైట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.వెలిగల్లు జలాశయం నీటి సరఫరాలో కొంచెం అంతరాయం ఉందని ,రెండవ లైన్ పనులు జరుగుతున్నాయని,ఆ పనులు పూర్తి అయితే నీటి సమస్యలు ఉండవని ప్రజలకు వివరించారు.దెబ్బ తిన్న చేతి పంపు తో పాటు పుష్కలంగా ఉన్నటువంటి మరొక చేతి పంపు ద్వారా ప్రజలకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఏఈ కిరీటి కి సూచించారు.కొన్ని చోట్ల డ్రైనేజీ ల పై నిర్మాణాలు చేపట్టారని అందుకు డ్రైనేజీ లను శుభ్రం చేయాలంటే ఇబ్బందులు ఉన్నాయని ప్రజలు కూడా శానిటేషన్ సిబ్బంది సహకరించాలని కోరారు.ఇక్కడ కొన్ని నూతన రోడ్లు,డ్రైనేజీలు కూడా చేపట్టాల్సిన అవసరం ఉందని అందుకు కావాలని నిధులు మంజూరు అయ్యేలా చూస్తానని అన్నారు.మున్సిపల్ అధికారులు,సిబ్బంది ఎప్పుడూ కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన సేవలందిస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు..మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాలతో మున్సిపల్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,ప్రస్తుతం ఇంకా కొన్న కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని అందుకు కావలసిన నిధులు మంజూరు చేయించాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి,డాక్టర్ మండిపల్లి,లక్ష్మీప్రసాద్,యువనాయకులు మౌర్యా రెడ్డి ల దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది.అదే నేపథ్యంలో ఈ రోజు పర్యటించిన కమిషనర్ రమణా రెడ్డి కి స్థానికంగా విధులలో ఉన్నటువంటి సమస్యలను తెలియపరిచాం.

## విద్యాశాఖ నిబంధనలు పాటించని నారాయణ విద్యా సంస్థ లు.

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

ప్రభుత్వం నిబంధనలో ఏమాత్రం లెక్కచేయకుండా నడుస్తున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని గురువారం బిల్డప్ సర్కిల్ వద్ద ఉన్న నారాయణ పాఠశాలను అడ్డుకున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాల సుమంత్ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలు విరుద్ధంగా వేసవి కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్నం వరకు పాఠశాలలు నడపాలని నిబంధనలు ఉన్న దానికి విరుద్ధంగా నారాయణ విద్యాసంస్థలు సాయంత్రం వరకు నడుపుతున్న విద్యాశాఖ అధికారులు నిద్రమత్తులో ఉన్నారని వారు అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ విద్యార్థుల ఆరోగ్యాల పట్ల శ్రద్ధతో మధ్యాహ్న వరకే పాఠశాలలు నడుపుకోవాలని చెప్పగా కానీ నారాయణ విద్యాసంస్థలు అధికారం అనే మదంతో ఇష్టానుసారంగా వ్యవహరించడంపై వారు మండిపడ్డారు. ఈ సమాచారం అనేకమార్లు జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియపరచిన వారి పైన చర్యలు తీసుకోకపోవడం అర్థం ఏమిటని వారు అన్నారు. ప్రభుత్వ నిబంధనలను అందరికీ వర్తిస్తాయని కేవలం నారాయణ విద్యా సంస్థలకు వారికే ప్రత్యేకంగా ఉండదని వారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వారి పైన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు.లేని పక్షంలో విద్యాసంస్థల దగ్గర మరియు విద్యాశాఖ కార్యాలయంలో వద్ద ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ నగర్ నాయకులు ఓంకార్, చందన్ కుమార్, నాని తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండదండగా భూమా కుటుంబం

ఉదయం న్యూస్ శిరివెళ్ల

ఆరుతడికే ఇస్తామన్న అధికారులతోనే సమృద్ధిగా నీటిని సాధించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్.నాడు నేడు ఎల్లప్పుడూ రైతుల సేవలో తరిస్తున్న భూమా సిరివెళ్ల ఏప్రిల్ 17 ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని అన్నదాతలకు అండదండగా నాడు నేడు ఎల్లప్పుడూ భూమా కుటుంబం ఉన్నదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సిరివెళ్ల మెట్ట వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసి యామా గుర్రప్ప సంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి తదితర ప్రముఖులు సాగునీరు వరి దిగుబడులు తదితర అంశాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో జరిగినటువంటి సాగునీటి సలహా మండలి సమావేశంలో ఇరిగేషన్ అధికారులు ప్రతినిధుల సమక్షంలో ఆళ్లగడ్డ నియోజకవర్గానికి రవికి సాగునీరు అందించలేమని ఆరుతడి వేసుకోవాలని అధికారులు తెలియజేయడం పట్ల ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ రైతుల పక్షాన నిలబడి కొన్ని తుఫాన్లు కారణంగా రవి ఖరీఫ్లో దిగుబడులు తగ్గాయని రవికి సాగునీరు అందిస్తే తమ ప్రాంతాల రైతన్నలు అధిక దిగుబడులు సాధించి ఆహార ఉత్పత్తిలో అగ్రగామిగా నిలుస్తారన్న ఉద్దేశంతో అధికారుల సూచనలను ఏకీభవించకుండా రైతుల పక్షాన నిలబడి సమృద్ధిగా సాగునీరు అందించిన ఘనత భూమా అఖిల ప్రియ గారికి దక్కిందని అన్నారు. నాడు భూమా నాగిరెడ్డి శోభా నాగిరెడ్డి సైతం సీడు రైతుల కోసం పత్తి రైతుల కోసం ధర్నాలు రాస్తారోకోలు చేయించి సీడ్ కంపెనీలకు తాళాలు వేయించి రైతులకు నష్ట పరిహారం అందించిన సందర్భాలను ఈ ప్రాంత రైతులు ఎప్పటికీ గుర్తుంచుకునే ఉంటారని అన్నారు. నేడు రబీ సీజన్లో భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు నీరు సమృద్ధిగా అందడం పట్ల రైతన్నలు అత్యధిక దిగుబడులు సాధించి రికార్డు సృష్టించారని అన్నారు. ఆశించిన దిగుబడులు సాధించిన కారణంగా అన్నదాత కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొన్నదని కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రైతుల కోసం ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసిన భూమా కుటుంబానికి ప్రతి రైతు అండగా నిలబడి ఐక్యతను సాధించి మరింత బలపరిచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. మాజీ జెడ్పీటీసీ యామా గుర్రప్ప మాట్లాడుతూ 2026 డిసెంబర్ లోపు స్థానిక సంస్థ ఎన్నికలకు ప్రభుత్వం పిలుపునిచ్చే అవకాశం ఉందని ఈ ఎన్నికల్లో భూమా వర్గానికి మద్దతు తెలిపి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి రుణం తీర్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని హేమ గుర్రప్ప పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి మాట్లాడుతూ కేసీ కెనాల్ 16వ లాకు కింద నేటికీ సాగునీరు వస్తున్నదని మూగజీవాలకు సైతం నీటి ఎద్దడి తలెత్తకుండా చెరువులు కుంటలు నింపినట్లు తెలియజేశారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు ఏప్రిల్ మాసంలో మండుతున్న వేసవిలో సైతం నీరు సమృద్ధిగా అందడం హర్షించదగ్గ విషయమని కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి తెలియజేశారు. గుంపుర మాను దీన్నే ఎంపీటీసీ కుందూరు మోహన్ రెడ్డి సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి మాజీ చైర్మన్ గంగా దాసరి శ్రీనివాసరెడ్డి, నీటి సంఘం ప్రతినిధులు నాగేశ్వరారెడ్డి, కమతం లక్ష్మీ రెడ్డి చింతకుంట్ల బూసిరెడ్డి, ఎంపీటీసీ కమతం జయరామిరెడ్డి రవీంద్రారెడ్డి బీఎండి రఫీ పుల్లారెడ్డి కాదరాబాదర బ్రహ్మయ్య యాదవ్, డి మురళి,నాయకులు కార్యకర్తలు భూమా అభిమానులు పాల్గొన్నారు

## కేసీ కెనాల్ చివరి ఆయకట్టు ఉక్కాయిపల్లి ఛానల్ పూడికతీత, ఆక్రమణలు తొలగించే వరకు పోరాటం

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

కేసీ కెనాల్ చివరి ఆయకట్టు ఉక్కాయిపల్లి ఛానల్ పూడికతీత, ఆక్రమణలు తొలగించే వరకు పోరాటం చేస్తామని శుక్రవారం స్థానిక కేసి కెనాల్ ఏఈ కార్యాలయం వద్ద ఆందోళన అనంతరం ఏఈ గంగిరెడ్డి కి వినతిపత్రం సమర్పించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గాలి చంద్ర హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రక నేపథ్యం, నికర జలాలు కలిగిన కేసీ కెనాల్ చివరి ఆయకట్టు లో అంతర్భాగమైన వంకాయ పల్లి చానల్ పాత కడప చెరువు ముఖద్వారం నుండి ప్రారంభమై కుక్కాయి పల్ల పొలాల వరకు ఉన్న కాలువ పూర్తిగా చెట్లు జమ్మూ మున్సిపల్ ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయి నీళ్లు పోయే మార్గం లేక నగరపాలక సంస్థ అధికారులు కేసీ కెనాల్ కు గండ్లుగొట్టి ఎక్కడబడితే అక్కడ ప్రైవేటు పట్టా ప్లాట్లల్లో కచ్చా కాలువలు తీసి ఎవరైనా ప్రశ్నిస్తే వారిపైనే కేసులు పెడతామంటూ బెదిరింపులకు దిగుడం విచారకరమన్నారు. వంకాయ పల్లి రైతులకు జీవనాధారమైన గడ్డి కయ్యలకు నీరు రావాలంటే నగరపాలక సంస్థ ఎగువ ప్రాంతంలో గండి కొట్టడం వల్ల నీరంతా వృధాగా పోతున్నదని, దిగువ ప్రాంతంలో ఉన్న డ్రైనేజీ నీళ్లను కేసీ కెనాల్కు మళ్లించి ఆ మురికి నీరు కూడా వెనక్కి పోకుండా అడ్డంగా కట్టలు వేసుకోవాల్సిన దుస్థితి నెలకొన్నది అన్నారు, కేసీ కెనాలంతా ప్లాస్టిక్ వ్యర్థాలతో, జమ్మూ, చెట్లతో నిండిపోవడమే కాకుండా కాలువకు ఇరువైపులా ఉన్న కట్టలను పూర్తిగా ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేశారని కేసీ కెనాల అధికారులు ఏమాత్రం పర్యవేక్షణ చేయకపోవడం వల్ల ఆయకట్టు రైతాంగం అన్ని విధాలు నష్టపోతుందని కడప నగరపాలక సంస్థ అధికారులు ప్రత్యామ్నాయ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసుకోకుండా కేసీ కెనాల్ నే డ్రైనేజీ కాలువగా ఉపయోగించడం వల్ల డిటర్జెంట్, కెమికల్స్ వల్ల పంట దిగుబడి తగ్గిపోతుందని అనేకమార్లు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకున్న పాపాన పోవడం లేదని వారన్నారు, డ్రైనేజీ వ్యవస్థ సపరేటు ఏర్పాటు చేసుకోవాలని కేసీ కెనాల్ ఉన్నతాధికారులు అనేకమార్లు నగరపాలక సంస్థ అధికారులకు రాతపూర్వక ఉత్తరాలు పంపిన స్పందన లేదన్నారు. ఇప్పటికైనా కడప నగరపాలక సంస్థ ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసుకోకపోతే ఆయకట్టు రైతాంగాన్ని కూడగట్టి న్యాయపోరాటానికి సిద్ధం చేసి నగరపాలక సంస్థ అధికారులను కోర్టు మెట్లు ఎక్కిస్తామని వార హెచ్చరించారు. అంతేకాకుండా నగరపాలక సంస్థ ప్రధాన డ్రైనేజీ కాలువలు అన్ని ఒకచోట సంపు ఏర్పాటుచేసి తద్వారా కెమికల్ ప్లాస్టిక్ వ్యర్థాలను ఫిల్టర్ చేసి నదుల్లోకి వదలకుండా డైరెక్ట్ గా డ్రైనేజీ నీటిని బుగ్గ వంకలోకి వదలడం ద్వారా డ్రైనేజీ నీరంతా గండి వాటర్ వర్క్స్ వద్ద ఉన్న పెన్నా నదిలో ఇంకిన నీటిని తిరిగి కడప నగర ప్రజలకు త్రాగునీటి రూపంలో పంపిణీ చేయడం వల్ల కెమికల్ ప్రభావం నీరు వాసన రావడం, నురగ రావడం ఒంటి ఘటనలు అధికారులకు చెప్పిన పట్టించుకోకుండా విష రసాయనాలు ప్రజలకు సరఫరా చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ఇటు కేసీ కెనాల్ అధికారులు, అటు కడప నగరపాలక సంస్థ అధికారులు స్పందించకపోతే ఉద్యమాన్ని చేపడతామని రైతు సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం వి సుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బాల చద్రయ్య, పి చంద్రశేఖర్ రెడ్డి, కొండయ్య, ఏఐటియుసి నాయకులు లింగన్న, బ్రహ్మం, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ దారుల వద్దనే విత్తనాలు, ఫర్టిలైజర్స్ ను కొనుగోలు చేయాలి... ఏవో సురేష్ బాబు

### లైసెన్స్ లేకుండా విక్రయాలు జరిపితే వారిపై చట్టపరమైన చర్యలు.

తుగ్గలి:ఉదయం న్యూస్:

రైతులందరూ లైసెన్స్ కలిగిన షాపుల వద్దనే విత్తనాలను,ఫర్టిలైజర్స్ ను కొనుగోలు చేయాలని తుగ్గలి మండలం వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున ఆయన మాట్లాడుతూ మార్కెట్లో దొరుకుతున్న వివిధ రకాల నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు.ప్రభుత్వ అనుమతితో లైసెన్స్ పొందిన ఫర్టిలైజర్ షాపుల వద్దనే రైతులకు కావలసిన విత్తనాలను,ఫర్టిలైజర్స్ ను కొనుగోలు చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు.రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు,ఫర్టిలైజర్స్ కు సంబంధించిన బిల్లులను తీసుకొని భద్రపరుచుకోవాలని ఆయన రైతులకు తెలియజేశారు.తుగ్గలి మండలంలోని పలు గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా విత్తనాలను రైతులకు అమ్ముతున్నట్లూ వ్యవసాయ అధికారుల దృష్టికి వచ్చిందని, అటువంటి వారిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.దేశానికి అన్నం పెట్టే రైతన్న నకిలీ విత్తనాలు,నకిలీ మందుల ద్వారా తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన తెలియజేశారు.ఈ నకిలీ వ్యవస్థను రూపుమాపడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా మండల వ్యాప్తంగా ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు హెచ్చరించారు.

## దేవనకొండ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ పోస్ట్ భర్తీ చేయాలి.

దేవనకొండలో పిహెచ్సి వైద్యాధికారి కి వినతిపత్రం అందించిన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు..

ఉదయం న్యూస్ :దేవనకొండ ఏప్రిల్ 17

మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నందు ల్యాబ్ టెక్నీషియన్ లేక రోగులు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె. భాస్కర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం. రామాంజనేయులు లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో పిహెచ్సీ నందు వైద్యాధికారి విజయ భాస్కర్ కు వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలోనే అతి పెద్దదైన దేవనకొండ మండలంలో ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడం వలన మహిళలు, గర్భిణీలు, బాలింతలు, వయోవృద్ధులు, చిన్నపిల్లలు సైతం రోగాల బారిన పడితే రక్త పరీక్షల ద్వారా నిర్ధారించే వ్యాధులు ఆలస్యం కావడం జరుగుతుందన్నారు.గతంలో అనేకమార్లు ల్యాబ్ టెక్నీషియన్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరినప్పటికీ ఏమాత్రం స్పందించకపోవడం దారుణం గా ఉందన్నారు. ఇప్పటికైనా మండల కేంద్రంలో గల పీహెచ్సీ నందు ల్యాబ్ టెక్నీషియన్ ను నియమించి రోగుల అవస్థలను తీర్చాలన్నారు. అలాగే పిహెచ్సి నందు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.

## భక్తిశ్రద్ధలతో అమావాస్య పూజలు.

హోళగుంద, ఉదయం న్యూస్:

మండల పరిధిలో దేవరగట్టు కొండ గుహలో వెలసిన శ్రీ మాళ సహిత మల్లేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.అలాగే మండల కేంద్రంలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు.ఉదయం నుంచి స్వామివారికి జలాభిషేకం,పంచామృత అభిషేకం,బిల్వార్చన,ఆకుపూజ,దేవునికి పెద్ద ఎత్తున పూలమాలలతో అలంకరించారు.అదేవిధంగా దేవాలయాల్లో భక్తులు తమ మొక్కుబడులు తీర్చుకున్నారు.మరియు ఎల్లార్తి హాజరత్ శేక్షవలి షాషావలి తాత,సద్గురు సాయిబన్న తాత దర్గలో భక్తులు ప్రత్యేక ఫాతేహల్ నిర్వహించారు.సమ్మతగేరి గ్రామంలో శ్రీ ఆదిపరాశక్తి మరెమ్మ దేవి ఆలయం భక్తులతో కిటకిటలాడాయి.దేవాలయనీకి వచ్చిన భక్తులకు ఆయా దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# మర్రిపూడి ఎస్సై వేధింపులు భరించలేక యువకుడి ఆత్మహత్యాయత్నం.

**ఆసుపత్రిలో బాధితుడిని పరామర్శించిన మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్.**

**పోలీసుల దురుసు వైఖరిపై తీవ్ర విమర్శలు.**

**బాధితుడికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరిక.**

**ఎస్సై రమేష్ బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్.**

**ఉదయం న్యూస్ ప్రతినిధి: కనిగిరి**

పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బేల్దారి పనిచేసుకునే భవనం ప్రసాద్ ను పరామర్శించేందుకు మాజీ మంత్రి, కొండేపి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్ శుక్రవారం కనిగిరికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన బాధితుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మర్రిపూడి మండలం గార్లపేట పంచాయతీ పరిధిలోని నరసాపురం గ్రామానికి చెందిన భవనం ప్రసాద్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయడంతో కనిగిరిలోని సంజీవిని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ సంఘటనపై స్పందించిన ఆదిమూలపు సురేష్, బాధితుడిపై పోలీసులు అన్యాయంగా వ్యవహరించారని ఆరోపించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ భవనం ప్రసాద్ ఆరు సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద బేల్దారి పనికి వెళ్లి కొంత డబ్బు తీసుకున్నాడని ఆ డబ్బుల విషయంలో వివాదం నెలకొని మర్రిపూడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందన్నారు. గత కొద్ది రోజులుగా ఈ కేసు విషయమై ఎస్సై రమేష్ బాబు ప్రసాద్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి డబ్బులు ఇవ్వాలని బెదిరించడం, కొట్టడం వంటి వేధింపులకు గురిచేశారని ఆరోపించారు. ఈ వేధింపులను తట్టుకోలేక ప్రసాద్ ఆత్మహత్యాయత్నం చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారని ఆయన అన్నారు. అగ్రవర్ణాలకు మద్దతుగా వ్యవహరిస్తూ బడుగు, బలహీన వర్గాలపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడం ఖండనీయమని సురేష్ పేర్కొన్నారు. బాధితుడికి చిన్నపిల్లలు ఉన్నారని ఆయన ప్రాణాలకు ఏదైనా ప్రమాదం జరిగితే వారి భవిష్యత్‌పై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే సంబంధిత ఎస్సై రమేష్ బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితుడికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్,
కనిగిరి జడ్పిటిసి మదతల కస్తూరి రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం రాష్ట్ర కార్యదర్శి కటికల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# శిరివెళ్లలో సమృద్ధిగా సాగునీరు -- ఆశాజనకంగా వరి సాగు

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

భూమా కుటుంబం కృషితోనే సాగునీటి సాధన శ్రీకాంత్ రెడ్డిఎమ్మెల్యే హామీతో ధైర్యంగా వరి సాగు -- యామ గుర్రప్పఅఖిలప్రియ పట్టుదలతో 10 వేల ఎకరాల్లో వరి -- శ్రీనివాస రెడ్డి ఇంజనీర్లు సాధ్యం కాదన్నా నీరు తెచ్చిన అఖిలప్రియ శకుంతలమ్మలనిరంతర సాగునీటితో పంటలు పుష్కలంగా రైతులు

శిరివెళ్ల : మండల కేంద్రంలోని మెట్ట సమీపంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు రైతులతో భేటీ నిర్వహించారు. ఈ ఏడాది మండలంలో సమృద్ధిగా సాగునీరు అందడంతో వరి సాగు ఆశాజనకంగా కొనసాగుతోంది. అధికారుల అభ్యంతరాలు , క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చొరవతో తెలుగు గంగ , కేసీ కెనాల్ ద్వారా నిరంతరాయంగా నీటి సరఫరా కొనసాగడం ఈ సీజన్ ప్రత్యేకతగా నిలిచింది. దీంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ , మండల కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... ఆళ్లగడ్డ రైతాంగ సంక్షేమం కోసం భూమా కుటుంబం ఎప్పటి నుంచో కృషి చేస్తోందన్నారు.భూమా నాగిరెడ్డి , శోభా నాగిరెడ్డి సాగునీటి కోసం చేసిన పోరాటాలను గుర్తుచేస్తూ , ప్రస్తుత పరిస్థితుల్లోనూ అఖిలప్రియ అదే స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని కొనియాడారు. ఇటీవల అధికారులు నీటి విడుదల సాధ్యం కాదని చెప్పినా , ముఖ్యమంత్రి మరియు మంత్రులతో చర్చించి నీటి విడుదల సాధ్యమయ్యేలా చేసినందునే ప్రస్తుతం ఏప్రిల్ నెలలో కూడా సాగునీరు అందుతోందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. అలాగే మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప మాట్లాడుతూ... మండలంలో వరి సాగు మంచి స్థాయిలో సాగుతోందని , పంటలు కోతకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సంద్యాలలో జరిగిన నీటి సంఘాల సమావేశంలో అధికారులు సాగునీరు కష్టమని సూచించినప్పటికీ , ఎమ్మెల్యే హామీతో రైతులు ధైర్యంగా వరి సాగు చేపట్టారని చెప్పారు.మధ్యలో ఒకసారి నీటి కొరత వచ్చినా , వెంటనే స్పందించి నీటి విడుదల చేయించడంతో చివరి దశ వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగు కొనసాగిందనీ యామ గురప్ప పేర్కొన్నారు.శిరివెళ్ల సొసైటీ చైర్మన్ కొండమగుడుల శ్రీనీవాస రెడ్డి మాట్లాడుతూ... డిసెంబర్‌లో జరిగిన సమావేశాల్లో నీటి విడుదల అసాధ్యమని అధికారులు పేర్కొన్నప్పటికీ , ఎమ్మెల్యే పట్టుదలతో ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరించారని తెలిపారు. ఆమె చొరవతో సుమారు 10 వేల ఎకరాల్లో వరి సాగు జరిగి , ఎకరాకు సగటున 10 క్వింటాళ్ల దిగుబడి వస్తోందని , రైతులకు మంచి ఆదాయం లభిస్తోందని వివరించారు. అదేవిధంగా సొసైటీ ద్వారా ఎరువుల సరఫరా కూడా సకాలంలో అందించగలిగామని చెప్పారు.టీడీపీ మండల ఉపాధ్యక్షురాలు శకుంతలమ్మ మాట్లాడుతూ... గతంలో కేసీ కెనాల్‌కు నీరు రాక రైతులు ఇబ్బందులు పడ్డారని , ఇంజనీర్లు సాధ్యం కాదని చెప్పినా ఎమ్మెల్యే అఖిలప్రియ స్వయంగా పర్యవేక్షణ చేసి నీరు వచ్చేలా చర్యలు తీసుకున్నారని కొనియాడారు. దీంతో పంటల దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని శకుంతలమ్మ తెలిపారు.రైతులు మాట్లాడుతూ... ఈ ఏడాది సాగునీరు ఎటువంటి అంతరాయం లేకుండా
లభించిందని , పంటలు బాగా పండుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో సాగునీటి సమస్యలు పరిష్కరించబడినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చర్యల వల్ల ఆళ్లగడ్డతో పాటు నంద్యాల తాలూకా రైతులకు కూడా లాభం చేకూరిందని చెప్పారు. గుంప్రమానుదీన్నే గ్రామ మాజీ సర్పంచ్ చిన్నస్వామి కూడా రైతులతో కలిసి ఎమ్మెల్యే సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు మోహన్ రెడ్డి , డి. మురళి సంగిరెడ్డి నాగేశ్వర రెడ్డి , గంగ దాసర శ్రీనివాస రెడ్డి కమతం జయరామిరెడ్డి , కమతం పుల్లారెడ్డి , శేష ఓబుల్ రెడ్డి , బాల చంద్రుడు , ఫిదా హుస్సేన్ , లక్ష్మీ రెడ్డి , రవి చంద్రరెడ్డి, మహమ్మద్ హుస్సేన్ , యువ నాయకులు యూనుస్ , రఫీ ఇతర మండల కూటమి నాయకులు కార్యకర్తలు , నీటి సంఘ అధ్యక్షులు , మెంబర్లు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ తర్వాత నెల నెలా ఆదాయం కావాలా?

సంపాదించే వయసులోనే పదవీ విరమణ గురించి ఆలోచించాలని ఆర్థిక నిపుణులు చెబుతుంటారు. ఇప్పటి నుంచి మంచి ప్రణాళిక తో పెట్టుబడి పెడితే రిటైర్మెంట్ తర్వాత నెల నెలా గ్యారెంటీ రిటర్న్ పొందవచ్చు. అందుకు గురించి ఆలోచించడం ఎందుకు అనే భావనలో చాలా మంది ఉంటారు. ఈ అవగా హన లేమి వెనుక రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. మన ముందు తరం వాళ్లు చాలా మంది పెన్షన్ వచ్చే ప్రభుత్వ ఉద్యోగం చేసి రిటైర్ కావడం,

ఏం చేయాలి? ఎలాంటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి అనేది తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. మన దేశ జనాభాలో ఎక్కువ శాతం యువత ఉన్నారు. కానీ ఒక ఇరవై, ముప్పై ఏళ్ల తర్వాత ఇప్పుడు యువతరంలో ఉన్న వారంతా రిటైర్‌మెంట్ వయసుకు చేరుకుంటారు. అప్పటి ఆర్థిక అవసరాలకు అనుగుణంగా వారంతా ఒక బలమైన రిటైర్‌మెంట్ ప్లాన్ తయారు చేసుకోవ డం చాలా అవసరం. నెల నెలా గ్యారెంటీ రిటర్న్స్ వచ్చేలా ప్లాన్ చేసుకుంటే ఆర్థిక భద్రతా ఉంటుంది. అయితే.. ఇప్పటి నుంచే పదవీ విరమణ అలాగే ప్రస్తుతం మన జనా భాలో ఎక్కువమంది యువత ఉండటంగా చెప్పు కోవచ్చు. ప్రధానంగా రిటైర్‌మెంట్ ప్లాన్ విషయంలో రెండు అంశాలు బేరీజు వేసుకోవాలి. మనకు అవసరమైన రిటైర్‌మెంట్ ఫండ్ మొత్తం ఎంత ఉండాలి? ఆ మొత్తం సమకూరడానికి ఎలాంటి మదుపు చేయాలి? అనేది చాలా ముఖ్యం. రిటైర్‌మెంట్ ఫండ్ అనే విషయంలో 4 శాతం మాత్రమే ఖర్చులకు తీసుకోవడం అనే సూత్రం చాలా ప్రాచుర్యం పొందింది. చాలా సరళమైన ఈ విధానం 90లలో విలియం బెంజెన్ అనే ఫైనాన్షియల్ ప్లానర్ ప్రతిపాదించారు. ఈ సూత్రం ప్రకారం రిటైర్‌మెంట్ తర్వాత ప్రతీ ఏడాది పోగు చేసుకున్న ఫండ్ నుంచీ 4 శాతం తమ ఖర్చులకు తీసుకోవాలి. బెంజెన్ ప్రకారం ఇలా చేయడం వల్ల రిటర్మెంట్ తర్వాత కనీసం 33 సంవత్సరాల పాటూ ఉండే అవసరాలకు మనం పోగు చేసుకున్న ఫండ్ సరిపోతుంది. ఈ సూత్రం ప్రకారం ప్రస్తుతం నెల అవసరాలకు రూ. 25 వేలు ఖర్చు పెట్టుకుంటున్న కుటుంబం ఇరవై ఏళ్ల తర్వాత ఇదే రకమైన జీవన శైలిని కొనసాగించాలంటే రూ. 2.40 కోట్లు కావాల్సి వస్తుంది. రిటైర్‌మెంట్ ఫండ్ మొత్తం ఎంత ఉండాలి అనే విషయం మీద స్పష్టత వచ్చాక, ఆ మొత్తం సమకూర్చుకోవడానికి ఎలాంటి మార్గా ల్లో ఎంత మదుపు చేయాలో అర్థం చేసుకోవాలి. నెల జీతం మీద ఆధారపడ్డ ఉద్యోగులు ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ పెన్షన్ స్కీం, మ్యూచువల్ ఫండ్స్ వంటివి పరిశీలిం చవచ్చు. రిటైర్‌మెంట్ ఫండ్ ఏర్పరచుకోవడానికి కాస్త రిస్క్ తీసుకునే ఉద్యోగులకు మ్యూచువల్ ఫండ్స్ సరైన మార్గంగా చెప్పుకోవచ్చు. ఈపీఎఫ్, ఎన్‌పీఎస్ లాంటి స్కీములతో పోలిస్తే కొతం రిస్క్ ఉంటుంది. అయితే, దీర్ఘకాలం పాటు మదుపు చేస్తారు కాబట్టి రిస్క్ అంతగా ఏర్పడదు. 15 ఏళ్లు ఆ పైన మ్యూచువల్ ఫండ్స్‌లో సిప్ చేస్తే ఎలాంటి రిస్క్ ఇబ్బంది పెట్టదని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఉదాహరణతో దీనిని అర్థం చేసుకుందాం. నెలకు రూ. 20 వేల చొప్పున ఇన్వెస్ట్ చేస్తున్నారు అనుకుందా వారు 20 ఏళ్ల పాటు మదుపు చేస్తే సగటున 18 శాతం రాబడి వస్తుందని అనుకుంటే వారి కార్పస్ రూ. 2 కోట్ల 30 లక్షల పైన అవుతుంది.

# బద్వేల్ టీడీపీలో కీలక మార్పులు !

**టిడిపి ఇన్చార్జిగా డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి వారం రోజుల్లో అధికారిక ప్రకటన?**

**బద్వేలు ఫిబ్రవరి 18 ( ఉదయ భూమి ప్రతినిధి )**

కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గ రాజకీయాలు ప్రస్తుతం అత్యంత ఆసక్తికరంగా మారాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న ఈ ప్రాంతాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని అధికార తెలుగుదేశం పార్టీ వ్యూహాలు రచిస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుత ఇన్ఛార్జ్ రితీష్ రెడ్డిని పక్కన పెట్టి, కొత్త నాయకత్వానికి బాధ్యతలు అప్పగించే యోచనలో అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. వరుస ఓటములతో సతమతమవుతున్న పార్టీని గట్టెక్కించేందుకు డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. గడిచిన ఆరు ఎన్నికలుగా ఎదురవుతున్న పరాజయాలకు చెక్ పెట్టడమే లక్ష్యంగా టీడీపీ అడుగులు వేస్తోంది. రాబోయే వారం రోజుల్లో బద్వేల్ కొత్త ఇన్ఛార్జ్ ఎవరనే దానిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

**టీడీపీ కంచుకోటలో వైసీపీ హవా**

ఒకప్పుడు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి బలమైన కోటగా ఉండేది. దివంగత నేత వీరారెడ్డి హయాంలో ఇక్కడ టీడీపీ తిరుగులేని శక్తిగా వెలుగొందింది. అయితే, గత ఆరు ఎన్నికల నుంచి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. తొలుత కాంగ్రెస్, ఆ తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు ఇక్కడ పాగా వేశాయి. ముఖ్యంగా పులివెందుల తర్వాత బద్వేల్‌ను వైసీపీ తన రెండో కంచుకోటగా మార్చుకుంది. ప్రస్తుతానికి ఇక్కడ వైసీపీ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తుండగా, టీడీపీ తన పూర్వ వైభవాన్ని చాటుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తోంది.

**వరుస పరాజయాలపై అధిష్టానం సీరియస్**

బద్వేల్ నియోజకవర్గంలో వీరారెడ్డి కుటుంబానికి టీడీపీ అధిష్టానం ఎప్పుడూ ప్రాధాన్యతనిస్తూనే వచ్చింది. ప్రస్తుత ఇన్ఛార్జ్ రితీష్ రెడ్డికి కూడా పార్టీ అండగా నిలిచింది. అంతేకాకుండా, ప్రస్తుత దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి వీరారెడ్డి కుటుంబం దగ్గరి బంధువులు కావడంతో పరోక్షంగా కొంత సానుకూలత ఉంది. అయితే, వరుసగా ఆరు పర్యాయాలు ఓటమి పాలు కావడంతో చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని నాయకత్వం ఈసారి కఠిన నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. సానుభూతి కంటే గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ భావిస్తోంది.

**మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఎంట్రీ**

ప్రస్తుత కడప డీసీసీబీ చైర్మన్, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేరు బద్వేల్ రాజకీయాల్లో ప్రముఖంగా వినిపిస్తోంది. గతేడాది చివరలో టీడీపీ నిర్వహించిన ఐవీఆర్ఎస్ (ఎఎ) సర్వేలో రితీష్ రెడ్డితో పాటు సూర్యనారాయణ రెడ్డి పేరును కూడా ప్రజల ముందుకు తీసుకెళ్లారు. ఈ సర్వేలో సూర్యనారాయణ రెడ్డి వైపు మొగ్గు కనిపించడంతో అధిష్టానం ఆయనకే ఇన్ఛార్జ్ బాధ్యతలు అప్పగించేందుకు దాదాపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయన పేరు ఖరారైందని పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి.

**నేతల మధ్య పెరిగిన అంతరం**

కొత్త ఇన్ఛార్జ్ మార్పు వార్తలతో బద్వేల్ టీడీపీలో అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. ఇన్నాళ్లూ కలిసి తిరిగిన రితీష్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డిల మధ్య ఇప్పుడు దూరం పెరిగింది. నియోజకవర్గంలో "రితీష్ రెడ్డి వర్సెస్ సూర్యనారాయణ రెడ్డి" అన్నట్లుగా వర్గ పోరు మొదలైంది. ఒక వర్గం పాత నాయకత్వాన్నే కోరుకుంటుండగా, మెజారిటీ కేడర్ మార్పును కోరుకుంటూ సూర్యనారాయణ రెడ్డి పంచన చేరుతున్నారు. దీంతో సాధారణ కార్యకర్తలు ఎటు వెళ్లాలో తెలియక అయోమయంలో పడ్డారు.

**పోటీపడి కార్యక్రమాల నిర్వహణ**

అధిష్టానం దృష్టిలో పడేందుకు ఇద్దరు నేతలు నియోజకవర్గంలో భారీగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.. అయితే, ఇటీవల అమరావతిలో నారా లోకేష్ నిర్వహించిన ఆత్మీయ విందుకు బద్వేల్ నుంచి ఎవరినీ ఆహ్వానించకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఇది మార్పునకు సంకేతమా లేక వ్యూహాత్మక మౌనమా అన్నది వేచి చూడాలి. బద్వేల్ కొత్త ఇన్ఛార్జ్ నియామకంపై ఉత్కంఠ త్వరలోనే తొలగిపోనుంది. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, మరో వారం రోజుల్లోనే టీడీపీ అధిష్టానం నుంచి స్పష్టమైన ప్రకటన రానుంది. మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేరు దాదాపు ఖరారైనట్లు సమాచారం అందుతుండటంతో ఆయన అనుచరులు ఇప్పటికే సంబరాలు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మార్పు బద్వేల్‌లో టీడీపీకి పూర్వ వైభవం తెస్తుందా లేదా అన్నది చూడాలి

# 23వ వార్డులో అభివృద్ధి పనులు:-

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో విద్యుత్ సమస్యను పరిష్కరించుటకు 23వ వార్డులో ఎమ్మెల్యే బీవీ జయ నాగే పెంచల పంపిణీకి శ్వర్ రెడ్డి ఆదేశాల లిమేరకు మూడు ట్రాన్స్ఫార్మర్లను విద్యుత్ శాఖ అధికారి ఏ ఈ ప్రసన్న లిఆంజనేయులు వార్డ్ ఇంచార్జ్ ఎస్ మహబూబ్ బాషా అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీకి వచ్చిన శాసనసభ్యులు వారిని వార్డు ప్రజలు విద్యు సమస్యను పరిష్కరించాలని కోరారు. వచ్చే నెల పింఛన్ల పంపిణీ నాటికి విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కారిస్తానని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి వార్డు ప్రజలకు, నాయకులకు ,కార్యకర్తలకు ఇచ్చిన మాట ప్రకారం . నేడు విద్యు సమస్యను పూర్తిగా పరిష్కరించుటకు 23వ వార్డులోని మునెప్పనగరం బోర్డు దగ్గర విద్యుత్ స్తంభాల ను ఏర్పాటు చేసి, కొత్త ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడమైనది. దీంతోపాటు మరో రెండు ట్రాన్స్ఫార్మర్లను కూడా ఏర్పాటు చేశారు. కావున ఇంత తొందరగా ట్రాన్స్ఫార్మర్ను అడగంగానే ఏర్పాటుచేసిన ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు. మునప నగర్ ఎక్టెన్షన్ ఏరియా కాబట్టి ఎక్కువగా ఇంటి గృహాల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుత కొత్త ట్రాన్స్ఫార్మర్ల వలన వార్డు ప్రజలకు విద్యుత్ సమస్య వలన అధిక వోల్టేజ్ సమస్యను పూర్తిగా పరిష్కరించడమైనది. ఇంత తొందరగా పనులు చేపట్టిన ఎమ్మెల్యేకు, అధికారులకు, ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, సంతోషాన్ని వ్యక్తం చేసి ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూత ఇన్చార్జి లు, బత్తిన సురేష్, విశ్వనాథ, సురేంద్ర, తరుణ్ రెడ్డి, బుగేడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్న బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి, బీసీ గురుకులాల సెక్రెటరీ సైదులు, ఎండీ మల్లయ్య బట్టు, అలోక్ కుమార్
బీసీ సంక్షేమ శాఖ లో పెండింగ్ అంశాలపై సమీక్షా సమావేశంలో చర్చ.

బీసీ విదేశీ విద్యానిధి కి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక పై సమావేశంలో చర్చ
బీసీ కార్పొరేషన్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం.
బీసీ గురుకులాల్లో ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారం.
హాస్టల్ లు గురుకుల పాఠశాల అద్దెలు ఎప్పటికప్పుడు చెల్లించేలా చర్యలు
వచ్చే విద్యా సంవత్సరం సమయానికి విద్యార్థులకు పుస్తకాలు,యూనిఫామ్, షూస్ చేరాలా చర్యలు చేపట్టాలని నిర్ణయం.
కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆదేశాలు
కాటమయ్య రక్షణ కవచాలు శిక్షణ ఇచ్చిన వారికి కిట్స్ అందజేయాలి.

# మళ్ళీ పెరుగుతున్న కరోనా కేసులు..

ఈ సంవత్సరం డిసెంబర్ 8న కేరళలో కొత్త కరోనా వేరియెంట్ 1 ని కనుగొన్నారు. కేరళలో ఇప్పటికే ఒకరు ప్రాణాలు విడిచారు. ఈ వేరియెంట్ త్వరగా వ్యాప్తి చెందుతుంది. ఇంతకు ముందు ఈ వ్యాధి అమెరికా, చైనాలో కనుక్కున్నారు. మూడో కేసు ఇండియాలో వచ్చింది. ముందు వచ్చిన ఒమిక్రాన్ స్ట్రెయిన్ కంటే కొత్త స్ట్రెయిన్ చాలా భిన్నంగా లేదని ఆరోగ్య శాఖ చెబుతోంది. అయితే, వీటి నివారణకు చర్యలు, జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఎవరికైనా జ్వరం, జలుబు, గొంతునొప్పి ఉంటే వెంటనే డాక్టర్స్‌ని సంప్రదించాలి.

ప్రస్తుతం కేరళ నుండి వచ్చిన కోవిడ్ %జీవీ%.1 సెప్టెంబర్‌లో అమెరికాలో మొదటిసారి కనుగొనబడింది. డిసెంబర్ 15 వరకూ చైనాలో ఏడు కేసులు నమోదయ్యాయి. యూఎస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ కూడా దీనిపై ఆందోళన వ్యక్తం చేసింది.

ఇండియాలో.. కేరళలో కనుక్కున్న కొత్త వేరియెంట్ 79 ఏళ్ళ మహిళని బలి తీసుకుంది. గురుగ్రామ్‌లోని బిర్లా హాస్పిటల్ డాక్టర్ గతంలో వ్యాక్సిన్స్ ఈ సమస్య నుంచి కాస్తా ఉపశమనాన్ని ఇస్తాయని చెబుతున్నారు.

లక్షణాలు.. అమెరికాలో కనుక్కున్న ఈ వ్యాధి 15 నుండి 29 శాతం కేసులకి కారణమైంది ఇది వేగంగా వ్యాపిస్తోంది. ప్రస్తుతం అక్కడ ఆస్పత్రుల్లో చేరేవారి సంఖ్య తక్కువగానే ఉంది. అయితే, నమోదైన కేసుల్లో చాలా మందికి జ్వరం, దగ్గు, గొంతునొప్పి, తలనొప్పి, జీర్ణ సమస్యలు ఉన్నాయి.

వ్యాధి లక్షణాలు.. ఇప్పుడు ఇది మన ఇండియాలోని కేరళలోనూ పాకింది. కొంతమంది ప్రజలకి చాలా లక్షణాలు ఉంటున్నాయి. సాధారణంగా నాలుగైదు రోజుల్లో లక్షణాలు తగ్గుతాయి.

ఇతర జాతులతో పోలిస్తే ఇది అంత తీవ్రమైంది కాదు.. మనం ముందు నుంచే సబ్బులతో చేతులు కడగడం, మాస్క్‌లు వాడడం, సామాజిక దూరం పాటించడం వంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. కొంతమంది ఆరోగ్య నిపుణులు చెప్పినట్లుగా కోవిడ్ వ్యాక్సిన్‌తో పాటు బూస్టర్ డోస్ కూడా తీసుకోవాలి.

ముందు జాగ్రత్తలు.. చేతులతో కళ్ళు, ముక్కు, నోటిని ఎప్పుడు తాకడం మానండి. బయటికి వెళ్ళినప్పుడు వచ్చినప్పుడు మాస్క్ వాడండి. రద్దీగా ఉండే ప్రదేశాలకు వెళ్ళినప్పుడు మాస్క్ వాడాలి. కరోనా ప్రధాన వ్యాధి లక్షణం జ్వరం, దగ్గు. కాబట్టి, మీ చుట్టుపక్కల ఎవరైనా దగ్గడం, తుమ్ముతుంటే వారికి వీలైనంత వరకూ దూరంగా ఉండాలి. జలుబు, దగ్గుతో బాధపడే వారిని కలిసినప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# క్యాన్సర్ రాకుండా చేసే ఆహారాలు

క్యాన్సర్.. ఈ పేరు వింటేనే గుండెల్లో ఏదో తెలియని భయంగా ఉంటుంది. ఇది ఎంత ప్రమాదకరమైన వ్యాధో అందరికీ తెలిసిందే. క్యాన్సర్ కారణంగా ప్రతి ఏటా మిలియన్ల మంది మరణిస్తున్నారు. ప్రపంచంలో చోటు చేసుకుంటున్న మరణాల్లో క్యాన్సర్ రెండవ ప్రధాన కారణం. ఈ రోజుల్లో ఎవరకైనా, ఏ వయసు వారికైనా క్యాన్సర్ వచ్చే ముప్పు ఉంది. కొన్ని రకాల క్యాన్సర్లను మనం నిరోధించలేం. అయితే, జీవనశైలి కారణంగా వచ్చే క్యాన్సర్ల ముప్పును కొంతవరకు తగ్గించవచ్చని నిపుణులు అంటున్నారు. మన డైట్‌లో వివిధ రకాల పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులతో కూడిన సమతుల్య ఆహారం మన ఆరోగ్యాన్ని రక్షించడంతో పాటు.. కొన్ని రకాల క్యాన్సర్ల ముప్పును తగ్గిస్తుందని నిపుణులు అంటున్నారు. క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవడానికి.. మన డైట్‌లో ఎలాంటి ఆహారం చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

ఆకుకూరలు.. పాలకూర, కాలే, స్విస్ చార్డ్ వంటి ఆకు కూరలలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి వివిధ రకాల క్యాన్సర్ల ముప్పును తగ్గించడానికి సహాయపడతాయి. ఈ పోషకాలు.. హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి తోడ్పడతాయి. రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తాయి. వాటి పోషకాలను నిలుపుకోవడానికి వాటిని పచ్చిగా సలాడ్‌ల రూపంలో, ఉడికించి తీసుకోండి. (%అఎఘస్రవ ంశీబతీషివ – జూఅఇఘఎఘఎ)

బెర్రీస్.. బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీలు, రాస్ప్బెర్రీస్, బ్లాక్బెర్రీస్ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. వీటిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. బెర్రీస్ సెల్ డ్యామేజ్‌ను నివారిస్తాయి, శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడతాయి, క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. రోజూ మీ ఆహారంలో బెర్రీస్ కచ్చితంగా తీసుకోవడానికి ట్రై చేయండి.

టొమాటో.. టొమాటోలు లైకోపీన్‌తో నిండి ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి తోడ్పడుతుంది, ఫ్రీ రాడికల్స్ నుంచి చర్మ కణాలను రక్షిస్తాయి. ఇవి ప్రోస్టేట్, , ఊపిరితిత్తులు, కడుపు క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పని చేస్తాయి.



టొమాటోలను వండడం, ప్రాసెస్ చేయడం వల్ల లైకోపీన్ యొక్క జీవ లభ్యత పెరుగుతుంది, కాబట్టి టొమాటో సాస్, గ్రీవీ రూపంలో తీసుకోండి.

క్రూసిఫరస్ కూరగాయలు.. క్రూసిఫెరస్ కూరగాయలలో బ్రోకలీ, కాలీఫ్లవర్, బ్రస్సెల్స్, స్ప్రౌట్స్, క్యాబేజీ మీ డైట్‌లో చేర్చుకోండి. వీటిలో సల్ఫోరాఫేన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శరీరాన్ని డిటాక్స్ చేయడానికి సహాయపడతాయి.

క్యాన్సర్ కణాలతో పోరాడటానికి, వాపును తగ్గించడానికి తోడ్పడతాయి. క్రూసిఫరస్ కూరగాయలలో పోషకాలను కాపాడుకోవడానికి.. వాటిని పచ్చిగా, ఉడికించి తీసుకోండి.

గ్రీన్ టీ.. గ్రీన్ టీలో పాలీఫెనాల్స్ ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. బ్రెస్ట్, ప్రోస్టేట్, కొలొరెక్టల్ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. క్యాన్సర్ ముప్పు నుంచి తప్పించుకోవడానికి గ్రీన్ టీ రోజూ తీసుకోండి.

తృణధాన్యాలు.. బ్రౌన్ రైస్, క్వినోవా, ఓట్స్, హోల్ వీట్ వంటి తృణధాన్యాలలో ఫైబర్, విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి, జీర్ణక్రియను ప్రోత్సహించడానికి, కొలొరెక్టల్, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. మీ డైట్‌లో శుద్ధి చేసిన ధాన్యాలకు బదులుగా తృణధాన్యాలను ఎంచుకోవడం మంచిది.

వెల్లుల్లి.. వెల్లుల్లిలో సల్ఫర్ సమ్మేళనాలు ఉన్నాయి, ఇవి కడుపు, కొలొరెక్టల్ ప్రోస్టేట్ క్యాన్సర్‌లతో సహా అనేక క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడానికి తోడ్పడతాయని అనేక అధ్యయనాలు స్పష్టం చేశాయి. ఈ సమ్మేళనాలకు క్యాన్సర్ కణాలను మందగించే, నాశనం చేసే సామర్థ్యం ఉంది.



పసుపు.. పసుపులో కర్కుమిన్ ఉంటుంది. దీనికి శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి.ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడానికి, రొమ్ము, పెద్దప్రేగు, ప్రోస్టేట్ క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడానికి తోడ్పడుతుంది. పసుపును కూరలు, స్మూతీస్, మసాలాగా ఉపయోగించండి.

సిట్రస్ పండ్లు.. నారింజ, ద్రాక్షపండ్లు, నిమ్మకాయలు, బత్తాయి, కమల వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కారక పదార్థాలు ఏర్పడకుండా నిరోధిస్తాయి, క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. సిట్రస్ పండ్లను మీ డైట్‌లో చేర్చుకుంటే.. క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చు.

# లివర్‌ను ఆరోగ్యంగా ఉంచే.. సూపర్ ఫుడ్స్..!

ప్రపంచ జనాభాలో సుమారు 38% మంది ఫ్యాటీ లివర్ కారణంగా ఇబ్బందిపడుతున్నారని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. చాలామంది లివర్ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. లివర్ మన శరీరంలో ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలో 500పైగా పనులు నిర్వహిస్తుంది. కాలేయం మన శరీరం నుంచి విషాన్ని, హానికరమైన పదార్థాలను తొలగిస్తుంది. మన శరీరంలోని జీర్ణకోశ నాళం నుంచి వచ్చే రక్తాన్ని లివర్ ఫిల్టర్ చేస్తుంది. ఆహారం జీర్ణం చేయడానికి లివర్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఆహారం జీర్ణం అయిన తర్వాత హార్మోన్, ఎంజైమ్, ప్రోటీన్, కొలస్ట్రాల్‌ను తిరిగి శరీరానికి అందిస్తుంది. ఇలాంటి ముఖ్యమైన అవయవాన్ని రక్షించుకోవడం చాలా ముఖ్యం. మీ లివర్ ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి.. కొన్ని సూపర్ ఫుడ్స్ సహాయపడతాయి.

పసుపు..

పసుపులో కర్కుమిన్ అనే పదార్థం ఉంటుంది. కర్కుమిన్‌లో శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. పసుపు శరీరంలోని మంటను తగ్గిస్తుందని, లివర్‌కు హానిచేసే ముప్పులను నివారిస్తుందని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పసుపు శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. మీ లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. మీ డైట్‌లో పసుపు కచ్చితంగా చేర్చుకోండి. గ్రీన్ టీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి, శరీరంలో ఆక్సిడెటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తాయి. గ్రీన్ టీలో కాటెచిన్ కంటెంట్.. లివర్ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలోని వాపును తగ్గించడం ద్వారా.. లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. రోజూ గ్రీన్ టీ తాగితే.. లివర్ సమస్యల ముప్పు తగ్గుతుంది.

సిట్రస్ పండ్లు.. ద్రాక్ష, నిమ్మ, కమల, బత్తాయి వంటి సిట్రస్ పండ్లలో నారింగిన్, నరింగెనిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో వాపును తగ్గించి.. అనారోగ్యాల ముప్పు తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు.

క్రూసిఫరస్ కూరగాయలు.. క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రకోలీ వంటి క్రూసిఫరస్ కూరగాయలలో.. గ్లూకోసినోలేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని డిటాక్స్ చేయడానికి సహాయపడే ఎంజైమ్‌లను ప్రేరేపిస్తాయి. ఈ కూరగాయలలోని సమ్మేళనాలు మీ శరీరంలోని టాక్సిన్స్, వ్యర్థ పదార్థాలను తొలగిస్తాయి. క్రూసిఫరస్ కూరగాయలు మీ డైట్‌లో చేర్చుకుంటే.. కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది.

ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్.. ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె ఆరోగ్యాన్ని రక్షించడానికే కాదు.. లివర్ పనితీరును మెరుగుపరచడానికి సహాయపడతాయి. ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్‌లో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. మీ డైట్‌లో సాల్మన్, మాకరల్, ట్యూన్, అవిసె గింజలు, చియా సీడ్స్, అవకాడో వంటి ఆహార పదార్థాల్లో ఒమేగా– 3 ఫ్యాటీ యాసిడ్స్ లభిస్తుంది.

బీట్‌రూట్.. బీట్‌రూట్‌లో నైట్రేట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి, అథ్లెటిక్ పనితీరును మెరుగుపరుస్తాయి. అంతకు మించి, బీట్‌రూట్‌లో బీటైన్ అనే పదార్థం ఉంటుంది. ఇది శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. తద్వారా లివర్ పనితీరును మెరుగుపరుస్తాయి.

వాల్‌నట్స్.. వాల్‌నట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు, అమైనో యాసిడ్స్, ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే వాల్‌నట్స్ శరీరంలో వాపును తగ్గిస్తాయి. ఇవి లివర్ డిటాక్స్ పనితీరుకు సహాయపడతాయి. మీ లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. ప్రతిరోజూ వాల్‌నట్స్ తీసుకోండి.

# షుగర్ ఉన్నవారు తినొచ్చా..

షుగర్ ఉన్నవారు.. డైట్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇందులో భాగంగా తియ్యని ఫుడ్స్ తినకూడదని అంటారు. మరి ఖర్జూరాలు తినొచ్చా లేదా అనేది తెలుసుకోండి.

ఖర్జూరంలో ఎన్నో హెల్దీ బెనిఫిట్స్ ఉంటాయి. వీటిలో పోషకాలు, విటమిన్ బి కాంప్లెక్స్, విటమిన్ ఎ, ఐరన్, కాల్షియం, కాపర్, సోడియం, పొటాషియం, మెగ్నీషియం వంటి ముఖ్య పోషకాలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా సెలీనియం ఉంటుంది. ఇమ్యూనిటీని పెంచుతుంది.

మధుమేహం.. ప్రజెంట్ లైఫ్‌లో చాలా మంది ఫేస్ చేస్తున్న ప్రాబ్లమ్. ఇది ఈ రోజుల్లో పిల్లల్లోనూ కనిపిస్తుంది. వంశపారంపర్యంగా వచ్చే సమస్యల్లో ఇది కూడా ఒకటి. అదే విధంగా సరిలేని లైఫ్‌స్టైల్ కారణంగా కూడా ఈ సమస్య వస్తుంది. ఈ సమస్య వచ్చినప్పుడు దానిని కంట్రోల్ చేసుకోవాలి. లేకపోతే ఇతర అవయవాలపై ఎఫెక్ట్ చూపిస్తుంది. స్వీట్స్ తినడంవల్ల ఈ సమస్య ఎక్కువ అవుతుందనే వాదన ఉంది..

రోజుకి ఎన్ని తినొచ్చు.. నిజానికి ఖర్జూరాలు తియ్యగా ఉన్నప్పటికీ షుగర్ ఉన్నవారు తినొచ్చు. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ 43 నుంచి 55 శాతం వరకూ ఉంటుంది. కాబట్టి, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు త్వరగా పెరగవు. అందుకే, వీటిని తినొచ్చు. ఇందులోని ఫైబర్ కంటెంట్ షుగర్ వారికి హెల్ప్ చేస్తుంది. దాదాపు 100 గ్రాముల ఖర్జూరంలో 8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్.. డేట్స్ తియ్యగా ఉన్నప్పటికీ, వాటిలో గ్లైసెమిక్ తక్కువగా ఉంటుంది. ఇది షుగర్ సమస్యకి ఎలాంటి సమస్యని కలిగించదు. గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటే, రక్తంలో చక్కెరలో ఆకస్మిక స్పైక్స్‌ల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వేరే స్వీట్స్‌తో పోలిస్తే డేట్స్ గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. తినే ముందు.. ఖర్జూరాలతో అతిగా తీసుకోవద్దు. తక్కువగా తినండి. అయితే, వీటిని తినే ముందు డాక్టర్‌ని సంప్రదించాలి. వారిచ్చే సలహాల ప్రకారమే ఈ డేట్స్‌ని తినడం మంచిది.

# నీటితో తలస్నానం చేస్తే చుండ్రు తగ్గి జుట్టు పెరుగుతుందట..

చుండ్రు.. ఈ సమస్యతో చాలా మంది బాధపడతారు. ఈ సమస్య వచ్చిదంటే చాలు జుట్టు బలహీనమవ్వడమే కాకుండా రాలుతుంటుంది. స్కాల్ప్ ఇన్ఫెక్షన్‌కి కారణమవుతుంది. మరి చుండ్రుని దూరం చేయాలంటే ఏం చేయాలో ఇప్పుడు చూద్దాం.

చుండ్రు చాలా చిరాకుగా ఉంటుంది. తలలో ఎక్కువగా దురద ఉంటుంది. దీని వల్ల జుట్టు పాడవుతుంది. అంతేనా, జుట్ట రాలడం దగ్గర్నుంచి ఇన్ఫెక్షన్ కూడా వస్తుంది. ఇలాంటి సమస్యల నుంచి బయటపడాలంటే కొన్ని ఇంటి చిట్కాలు హెల్ప్ చేస్తాయి.

అందులో భాగంగా ఇంట్లోనే దొరికే కొన్ని పదార్థాలతో చుండ్రుని దూరం చేయొచ్చు. అదెలానో చూద్దాం.

కరివేపాకు నీరు.. కరివేపాకు జుట్టు పెరుగుదలకి, జుట్టు నెరసిపోకుండా హెల్ప్ చేస్తుంది. నూనెలో కరివేపాకు వేసి వేడి చేసి ఆ నూనెని జుట్టుకి అప్లై చేయండి. దీని వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. కరివేపాకు నీరు వాడడం వల్ల చుండ్రుని కూడా దూరం చేస్తుంది. కరివేపాకు రసంలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చుండ్రుని దూరం చేస్తాయి.

పసుపు నీరు.. పసుపులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. పసుపు నీటితో తలని కడిగితే మీ జుట్టుకి లాభాలు ఉన్నాయి. ఇది చుండ్రుని పోగొట్టడంలో హెల్ప్ చేస్తుంది. పచ్చి పసుపుని గ్రైండ్ చేసి నీటిలో వేసి మరిగించి ఆ నీటితో తలని కడగండి.

నిమ్మరసం.. నిమ్మకాయ సహజంగానే చుండ్రుని దూరం చేస్తుంది. నిమ్మరసం చుండ్రుకి ఉపయోగపడుతుంది. ఎందుకంటే, ఇది చుండ్రుకి కారణమయ్యే ఫంగస్‌ని పాడు చేస్తుంది. తలలో నూనె ఉత్పత్తిని తగ్గిస్తుంది.

వేప నీరు.. ఇన్ఫెక్షన్, అలర్జీలను దూరం చేయడంలో వేప అద్భుతంగా పనిచేస్తుంది. వేప నీరు చుండ్రుని పోగొడుతుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇది జుట్టు మూలాల్లో పేరుకుపోయిన దుమ్ముని దూరం చేసి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. తలస్నానం చేసేటప్పుడు ఏదైనా షాంపూ వాడితే మంచిది.

మెంతి నీరు... జుట్టుని మెంతి నీటితో కడిగితే చుండ్రు తగ్గుతుంది. అంతేకాకుండా, జుట్టు బలంగా, పొడుగ్గా పెరుగుతుంది. మెంతులని రాత్రంతా నీటిలో నానబెట్టి పేస్టులా చేయాలి. తర్వాత పేస్టుని జుట్టుకి రాస్తే బలంగా మారడంతో పాటు చుండ్రు దూరమవుతుంది.




## ఫ్రాన్స్ యానిమేషన్ ఫెస్టివల్‌లో యానిమేషన్ బాహుబలి

భారతీయ చిత్ర పరిశ్రమకు దక్కిన గుర్తింపు అన్న రాజమౌళి

రాజమౌళి సృష్టించిన 'బాహుబలి' మరో ఘనతను సొంతం చేసుకుంది. ఆయన రూపొందించిన 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి వస్తున్న సరికొత్త యానిమేషన్ చిత్రం 'బాహుబలి: ద ఎటర్నల్ వార్' . 2027లో ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం ఒక అరుదైన మైలురాయిని చేరుకుంది. ఫ్రాన్స్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక ఎన్నెసి యానిమేషన్ ఫెస్టివల్ 2026 లోని 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' విభాగంలో ప్రదర్శనకు అధికారికంగా ఎంపికైంది. దీనిపై రాజమౌళి ఆనందం వ్యక్తంచేశారు. యానిమేషన్ అనేది హద్దులు లేని అద్భుతమైన ప్రపంచమనే విషయాన్ని నేను ఎప్పుడూ నమ్ముతానని ఈ సందర్భంగా అన్నారు. ఇది మన భారతీయ సినిమాకి దక్కిన ఒక అరుదైన గౌరవంగా భావిస్తున్నా. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన యానిమేషన్ వేదికపై ఈ సినిమాను ప్రదర్శించే అవకాశం రావడం మాకెంతో ఆనందంగా ఉంది. దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని రాజమౌళి పోస్ట్ పెట్టారు. యానిమేషన్ రంగంలో ఈ ఫెస్టివల్‌ను 'యానిమేషన్ ప్రపంచపు కేన్స్ ఫెస్టివల్'గా పరిగణిస్తారు. భారతీయ యానిమేషన్ సత్తాను ప్రపంచ వేదికపై చాటిచెప్పేందుకు ఇదొక గొప్ప అవకాశంగా సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అమరేంద్ర బాహుబలి మరణం తర్వాత జరిగే పరిణామాల నేపథ్యంలో దీన్ని రూపొందిస్తున్నారు. దాదాపు రూ.120 కోట్ల భారీ బడ్జెట్‌తో 'ఆర్కా మీడియా వర్క్స్' ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

## సర్ మరో అవకాశం ఇవ్వండి బుచ్చిబాబు పోస్ట్.. వైరల్

ప్రస్తుతం అగ్ర కథానాయకుడు రామ్ చరణ్ పెద్దితో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమా ఏప్రిల్ 30న విడుదల కానుంది. వీరిద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా రామ్‌చరణ్ 'ఎస్క్వైర్ ఇండియా' కు ఇంటర్వ్యూ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన వీడియోను ఆయన ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. ఈ ఫోటోల్లో చరణ్ స్టైలిష్ లుక్‌కు అభిమానులు ఫిదా అవుతున్నారు. దీనికి దర్శకుడు బుచ్చిబాబు చేసిన కామెంట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'సర్.. మరో అవకాశం ఇవ్వండి' అని సరదాగా కామెంట్ చేశారు. ఈ చిన్న కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. దీంతో 'పెద్ది' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో మరో సినిమా రానుందని వార్తలు మొదలయ్యాయి. గ్యాంగ్‌స్టర్ సినిమా తీయమంటూ అభిమానులు కూడా రిపైలు పెడుతున్నారు. ప్రస్తుతం ఈ ఇద్దరూ పెద్దిపై పూర్తి ఫోకస్ పెట్టారు. ఇప్పటివరకూ విడుదలైన ఈ సినిమాలోని పాటలు ఆదరణను సొంతం చేసుకోవడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి.

## నన్ను నమ్మి..నడిపించిన నా దేవత భార్య రహస్య గోరఖ్‌పై కిరణ్ ప్రశంసలు

యువ హీరో కిరణ్ అబ్బవరం ఇప్పుడు నిర్మాతగా కొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. కేవీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆయన సమర్పణలో రూపొందిన 'తిమ్మరాజుపల్లి టీవీ' చిత్రం ఏప్రిల్ 17న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా ద్వారా కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించాలనే లక్ష్యంతో సుమారు 25 మందికి పైగా కొత్త నటీనటులను, దర్శకుడు వి. మునిరాజ్‌ని పరిశ్రమకు పరిచయం చేస్తున్నారు. విభిన్నమైన కథాంశంతో రూపొందిన ఈ చిత్రం ఇప్పటికే ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇటీవల జరిగిన ప్రీ-రిలీజ్ ఈవెంట్ ఎంతో భావోద్వేగభరితంగా సాగింది. ఈ సందర్భంగా కిరణ్ అబ్బవరం చేసిన ప్రసంగం అందరినీ కదిలించింది. 'ఈ సినిమా కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు.. పల్లెల నుంచి పెద్ద కలలతో వచ్చిన సుమారు 50 మంది టెక్నీషియన్లు, నటీనటుల జీవిత స్వప్నం' అని ఆయన తెలిపారు. తన కెరీర్‌లో ఇప్పటివరకు ఎవరినీ సహాయం కోరలేదని చెప్పిన కిరణ్, ఈసారి మాత్రం కొత్తవారి కష్టానికి గుర్తింపు రావాలనే ఉద్దేశంతో పరిశ్రమ పెద్దలు, విమర్శకులు ఈ సినిమాను ఆదరించాలని కోరారు. ఈ వేదికలో ఆయన తన భార్య, నటి రహస్య గోరఖ్ గురించి చేసిన వ్యాఖ్యలు ప్రత్యేకంగా నిలిచాయి. తాను హీరో కాకముందు ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేసుకుంటూ, ఆ సమయంలో రహస్య తనకు అండగా నిలిచిందని చెప్పారు. అవకాశాల కోసం తిరిగిన రోజుల్లో కూడా ఆమె నన్ను నమ్మింది. తినడానికి కూడా కష్టమైన సమయంలో ఇంటి నుండి భోజనం తీసుకువచ్చి నన్ను ఆదుకుంది. నేను హీరో అవుతానని విశ్వసించి నా చేయి పట్టుకుంది అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. చిన్న సినిమా అయినప్పటికీ టెక్నికల్ పరంగా ఎక్కడా రాజీ పడలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ చిత్ర బృందం కష్టానికి గుర్తింపుగా, వారి కుటుంబ సభ్యుల కోసం భారతదేశంలోనే అతిపెద్ద స్క్రీన్‌పై స్పెషల్ ప్రీమియర్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం విశేషం.




## వారణాసి కోసం దేవర సెట్స్ ?

సూపర్‌స్టార్ మహేష్ బాబు మరియు దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో రాబోతున్న 'వారణాసి' సినిమాపై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ ఫిలిం నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం వారణాసి టీమ్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' సినిమా కోసం వాడిన టెక్నికల్ బ్యాక్‌డ్రాప్‌ను ప్రత్యేకంగా అండర్ వాటర్/వాటర్ సెట్స్ వినియోగించబోతున్నట్లు తెలుస్తుంది. 'దేవర' సినిమాలోని సముద్రపు సన్నివేశాల కోసం హైదరాబాద్‌లోని శంషాబాద్ వద్ద భారీ వాటర్ ట్యాంక్ సెట్‌ను, బ్లూ మ్యాట్ టెక్నాలజీతో రూపొందించారు. ఇప్పుడు అదే సెట్‌ను 'వారణాసి'లో గంగా నది నేపథ్యంలో వచ్చే కీలక సన్నివేశాల కోసం రీ-డిజైన్ చేసి వాడుతున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఈ షెడ్యూల్ విదేశాల్లో జరగాల్సి ఉంది. కానీ ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ ప్రయాణాలు రిస్క్ అని భావించిన రాజమౌళి, తెలివిగా ప్లాన్ మార్చి హైదరాబాద్‌లోనే షూటింగ్ కొనసాగిస్తున్నారు. ఈ సెట్‌లో మహేష్ బాబుపై భారీ రివర్ ఛేజ్ మరియు కొన్ని హై-టెక్ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. 'దేవర'లో వాడిన అడ్వాన్స్‌డ్ సినిమాటోగ్రఫీ టెక్నిక్స్ మరియు వాటర్ షూట్ ఎక్స్‌పర్టీస్‌ను ఈ షెడ్యూల్ కోసం ఉపయోగిస్తున్నట్లు సమాచారం.

## శివ కార్తికేయన్ రూ.50 లక్షల స్టోరీ!

సుబ్రహ్మణ్య స్వామి స్టోరీ నేపథ్యంలో సాగే డివోషనల్, యాక్షన్ డ్రామాగా దీన్ని రూపొందిస్తున్నారు. దీఎ: కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ కున్న ప్రత్యేకతే వేరు. కోలీవుడ్ హీరోల్లో తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించే కలైమామని పురస్కారాన్ని సొంతం చేసుకుని అందరిని ఆశ్చర్యపరిచిన శివ కార్తికేయన్ చిన్న స్థాయి నుంచి కెరీర్ ప్రారంభించి ఇప్పుడు హీరోగా, నిర్మాతగా అద్భుతమైన విజయాల్ని సొంతం చేసుకుంటూ తమిళనాట మంచి పాపులారిటీని సొంతం చేసుకుంటున్నారు. ప్రస్తుతం నాజ్ కమల్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై కమల్ హాసన్ నిర్మిస్తున్న యాక్షన్ డ్రామాగా దీన్ని రూపొందిస్తున్నారు. శివ కుమార్ మురుగేషన్ ఈ మూవీతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఇదిలా ఉంటే శివ కార్తికేయన్ గొప్పతనం గురించి నటుడు ప్రేమ్ కుమార్ చెప్పిన స్టోరీ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. శివ కార్తికేయన్‌తో తనకున్న భావోద్వేగభరిత అను బంధాన్ని ఈ సందర్భంగా వెల్లడించడమే కాకుండా రూ.50 లక్షలకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ స్టోరీని బయటపెట్టారు. -శ్రీంశీ =ష్ణు - గ్లోబల్ క్రైసిస్.. టాలీవుడ్ షూటింగ్స్ మారుతున్నాయా? దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారి ట్రెండ్ అవుతోంది. ప్రేమ్ కుమార్ ఓ పోడ్ కాస్ట్‌లో మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. -మా అబ్బాయికి విదేశాల్లో చదువుకోవడానికి అడ్మీషన్ వచ్చింది. నేను దీనికి సంబంధించిన ఎడ్యుకేషన్ లోన్ కోసం ఓ బ్యాంక్ వారిని సంప్రదించాను. అయితే ఎడ్యుకేషన్ లోన్ కోసం సదరు బ్యాంక్ వారు ఎవరిదైనా ష్యూరిటీ కావాలన్నారు. అయితే అప్పటికే నా ఇంటికి సంబంధించిన ఈఎంఐ ఉండటంతో నేను చాలా ఇబ్బదులు పడుతున్నాను. ఇదే విషయాన్ని మాటల సందర్భంలో సరదాగా హీరో శివ కార్తికేయన్‌కు చెప్పాను. ఆయన దాన్ని సీరియస్‌గా తీసుకుని నాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, నాకు చెప్పకుండానే బ్యాంకులో రూ.50 లక్షలు ఫిక్స్ డిపాజిట్ చేసి దాన్ని నాకు పూచీకత్తుగా ఇచ్చారు. నేను ఆ డబ్బు తిరిగి ఇచ్చేంత వరకు తను దాని గురించి నన్ను ఏనాడూ అడగలేదు.

## టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ మూవీ కాదు నటుడు యశ్ ఆసక్తికర విషయం వెల్లడి

భిన్న నేపథ్యాలున్న కథలతో పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు యశ్. ప్రస్తుతం నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న 'రామాయణ'లోనటిస్తున్నారు. దీనితో పాటు.. గీతూ మోహన్ దాస్ డైరెక్షన్‌లో 'టాక్సిక్' చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ రెండు సినిమాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 'టాక్సిక్' టీజర్ చూసి అందరూ ఇది గ్యాంగ్‌స్టర్ సినిమా అనుకుంటున్నారని కానీ, ఇది అలాంటి చిత్రం కాదని స్పష్టం చేశారు. జూన్ 4న విడుదల కానున్న 'టాక్సిక్' గురించి యశ్ మాట్లాడుతూ.. 'టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ సినిమా కాదు. ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది. భిన్నమైన ప్రపంచం.. కొత్త కథాంశంతో రానుంది. ఆకట్టుకునే విజువల్స్ ఉన్నాయి. మొదటిసారి ఒక సినిమాను ఇంగ్లిష్‌లో కూడా తెరకెక్కిస్తున్నారు. టీమ్ అంతా ఎంతో ఉత్సాహంగా పని చేస్తోంది. నా అభిమానులు నా నుంచి ఏం ఆశిస్తున్నారో నాకు తెలుసు. అందుకే ప్రతి చిన్న విషయంలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కచ్చితంగా ఇది మిమ్మల్ని అలరిస్తుంది. దర్శకురాలు గీతూ మోహన్ దాస్‌తో పనిచేయడం చాలా గొప్ప అనుభవం. సినిమాపై స్పష్టమైన విజన్‌తో ఉన్నారు. యాక్షన్ మాత్రమే కాకుండా, బలమైన భావోద్వేగాలు కూడా ఈ సినిమాలో ఉంటాయని చెప్పారు. ఇక 'రామాయణ' మొదటి భాగం గురించి యశ్ పంచుకున్నారు. 'రణ్‌బీర్ అద్భుతమైన నటుడు. సినిమా విషయంలో మా ఇద్దరి విజన్, ఆలోచనలు ఒకేలా ఉన్నాయి. అది ఈ ప్రాజెక్ట్‌కి చాలా కలిసొచ్చింది. రామాయణ పార్ట్ 1లో మా ఇద్దరి కాంబినేషన్‌లో సీన్స్ లేవు' అని తెలిపారు. రణ్‌బీర్ రాముడిగా కనిపించనున్న ఈ 'రామాయణ'లో యశ్ రావణుడిగా నటిస్తున్నారు. దీపావళికి ఈ చిత్రం విడుదల కానుంది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.